పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

## రైల్వే కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో

# 300 కోట్లాది రూపాయలు గోల్ మాల్

**ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.సి. సాహు ఆరోపణ**

**సి.బి.ఐ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్కు ఫిర్యాదు, విచారణ కొనసాగింపు**

**జులై 24,25 తేదీల్లో రైల్వే అర్బన్ బ్యాంక్ ఎన్నికలు–రైల్వే ఉద్యోగులు విజయానికి సహకరించండి**



**విశాఖ సిటీ, పెన్ పవర్, జులై 08**

రైల్వే కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకులో 300 కోట్ల రూపాయలు పైగా షేర్ హోల్డర్ల డిపాజిట్ సొమ్ము గోల్మాల్ జరిగిందని, షేర్ హోల్డర్లకు ఇవ్వవలసిన 100 కోట్లకు పైబడి డివిడెండులు చెల్లించలేదని, ప్రస్తుతం ఉన్న బ్యాంకు డైరెక్టర్లు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని దీని పై సి.బి.ఐ, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ కు ఫిర్యాదు చేసామని, కేంద్ర ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొని దోషుల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఈస్ట్ కోస్ట్ రైల్వే శ్రామిక కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆర్.సి. సాహు డిమాండ్ చేశారు. దొండపర్తిలో రైల్వే డి.ఆర్.ఎం ఆఫీస్ వెనుక గల యూనియన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావే శంలో ఆయన విమర్శిస్తూ గత 10 సంవత్స రాల నుంచి రైల్వే అర్బన్ బ్యాంకు కార్యవర్గం ఎన్నికలు నిర్వహించలేదని, ఐదు సంవత్సరా లకు ఒకసారి నిర్వహించవలసిన ఎన్నికలను వాయిదా వేస్తూ ప్రస్తుత బ్యాంక్ కార్యవర్గం దొంగ నాటకాలు ఆడుతుందన్నారు. రైల్వే అర్బన్ బ్యాంకు నియమ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ, అవినీతి వ్యవహారాలు కొనసాగిస్తూ ప్రస్తుత బ్యాంకు డైరెక్టర్లు వందల కోట్ల రూపాయలు స్కాంకు పాల్పడ్డారని ఆరోపించారు. షేర్ హోల్డర్లు అయినా రైల్వే ఉద్యోగులు భవిష్యత్తు కుటుంబ అవసరాల కోసం రైల్వే అర్బన్ బ్యాంకులో పొదుపుగా దాచుకున్న వందల కోట్లాది రూపాయల డిపాజిట్లు మాయం చేశారని, వాటికి లెక్క పక్కా లేదని విమర్శించారు. పెద్ద ఎత్తున జరిగిన ఆర్థిక స్కాం దీనిపై విచారించి నిగ్గు తేల్చాలని సిబిఐకి, సెంట్రల్ విజిలెన్స్ కమిషన్కు ఫిర్యాదు చేశామని తెలిపారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతుందన్నారు. ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్, సౌత్ ఈస్ట్ విభాగాలకు చెందిన రైల్వే ఉద్యోగులు ఈ బ్యాంకు బ్రాంచ్లో షేర్ హోల్డర్లు గా చేరి వందల కోట్ల రూపాయలు డిపాజిట్ల రూపంలో తమ కుటుంబ అవసరాల కోసం భద్రపరుచుకున్నారని ఆ సొమ్మును సరైన లెక్కలు చూపకుండా బ్యాంకు డైరెక్టర్లు వందల కోట్లాది రూపాయల అవినీతి అక్రమాల కు పాల్పడ్డారని ఆరోపించారు. 100 కోట్ల డివిడెండు అక్రమాలు, 73 కోట్ల రూపాయల రిజర్వ్ ఫండ్ నిధులు కనబడడం లేదని ఆరోపించారు. రైల్వే జనరల్ మేనేజర్కు ఫిర్యాదు ఇచ్చినప్పటికీ ఇంతవరకు అతిగతి లేదన్నారు. అర్బన్ బ్యాంక్ పరిరక్షించుకోవాల్సి న బాధ్యత రైల్వే ఉద్యోగులపై ఉందన్నారు. రాబోయే అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో రైల్వే శ్రామిక కాంగ్రెస్ గెలిపించాలని పిలుపునిచ్చారు. రైల్వే అర్బన్ బ్యాంకు కు సంబంధించి రికార్డులు ఇప్పటివరకు వరకు కంప్యూటర్లో శాస్త్రీయంగా నమోదు చేయకుండా పాత పద్ధతిలోనే పుస్తకాల్లో రాస్తూ అవకతవకలు చేస్తూ భారీ అవినీతికి బ్యాంకు డైరెక్టర్లు పూనుకున్నారని తెలియజేశారు. బ్యాంకు ఖాతాదారుల పాస్ బుక్కులు అప్డేట్ చేయలేదన్నారు. ఎవరి అకౌంట్లో ఎంత సొమ్ము ఉంది కూడా తెలియ లేకపోవడం వల్ల బ్యాంకు ఖాతాదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. రైల్వే అర్బన్ బ్యాంకులో జరుగుతున్న అవినీతి అక్రమాల విషయంపై ప్రధానమంత్రి మోడీకి కూడా ఫిర్యాదు చేశామన్నారు. అవినీతికి పాల్పడిన డైరెక్టర్ పసాని బ్యాంకు డైరెక్టర్ పదవికి, బ్యాంకు షేర్ హోల్డర్ సభ్యత్వానికి రాజీనామా చేశారని తెలిపారు. అయితే ఆయన్ను వదిలి పెట్టేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రైల్వే జోన్లు విభజన చేసినట్టే అర్బన్ బ్యాంక్ కూడా విడగొట్టాలని ఆయన కోరారు. శ్రామిక కాంగ్రెస్ జోనల్ ప్రెసిడెంట్ జే.సంపత్ కుమార్ మాట్లాడు తూ, రైల్వే అర్బన్ బ్యాంక్ ఎన్నికల కోసం మొత్తం 84 నియోజకవర్గాల్లో డైరెక్టర్స్ ఎన్నికలు జరుగుతాయని, ఈ ఎన్నిక ల్లో బ్యాంకు అవినీ తిపరులను ఓడించడానికి రైల్వేలోని ఉద్యోగ కార్మిక సంఘాలు అన్ని ఐక్యమత్యంతో ముందుకొస్తున్నాయని తెలిపారు. ఉద్యోగులకు రాయితీలు ఇవ్వకుండా నిధులు పక్క దారి జరిగిన వ్యవహారంపై పోరాటం చేస్తున్నామన్నా రు. జనరల్ బాడి సమావేశం పెట్టాలన్నారు. రైల్వే బ్యాంకులో ఉద్యోగుల నియామకాల్లో కూడా అక్రమాలు జరిగాయన్నారు. లక్షల రూపాయలకు పోస్టులు అమ్ముకున్నారని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో శ్రామిక కాంగ్రెస్ గెలిస్తే రైల్వే అర్బన్ బ్యాంక్ను విజయవంతంగా నడుపుతామన్నారు. అకౌంట్స్ జవాబుదారీ తనం లేదన్నారు. 21 మందులు డైరెక్టర్స్ లో 19 మంది రిటైర్ అయిన వారు వున్నారని, వారు కూడా బ్యాంకు డైరెక్టర్లుగా అక్రమంగా కొనసాగు తున్నారని ఆరోపించారు. జులై 24,25 తేదీల్లో ఎన్నికలు జరుగుతాయని, రైల్వే ఉద్యోగులు 1.73 లక్షల మంది ఓటర్లు వున్నారని తెలిపా రు. బార్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎం.డి జియా మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో శ్రామిక కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.

ఈ మీడియా సమావేశంలో యూనియన్ నాయకులు తమ్మినేని నరసింగరావు, మౌళి, వెంకట రావు, కోటేశ్వర రావు, ఎంవీ. పాపా రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ కోట భారత్ గ్యాస్

# బ్లాక్ మార్కెట్లో విక్రయాలు

**పట్టించుకోని పౌరసరపర అధికారులు,**

**అగ్ని ప్రమాదాలు జరిగితే బాధ్యులు ఎవరు ?**



**అరకులోయ పెన్ పవర్ 7**

మండల కేంద్రంలో ప్రధాన రహదారి పై ఎస్ కోట శ్రీలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీ బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయాలు చేస్తున్న పౌరసరపారాల అధికారులు పంటించుకున్నే పరిస్థితి లేదనీ, వినియోగదారులు మండిపడుతున్నారు, ఎస్ కోట, మాడుగుల భారత్ గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు లేదాని ప్రశ్నిస్తున్నారు, బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విగ్రహిస్తూన్న గ్యాస్ ఏజెన్సీలపై పౌరసరపరాధికారులు ఎటువంటి నిబంధనలు వారిపై చర్యలు చేపట్టడం లేదని, కనీస స్పందన లేదాని, స్థానికులు భారత్ గ్యాస్ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, జన సమూహంలో ప్రధాన రహదారిపై ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని అడిగితే పొంతన లేని సమాధానాలు చెపుతున్నారని, ప్రతిరోజు వార్త పత్రికల్లో కధానాలు ప్రచురితమవుతున్న సివిల్ సప్లై అధికారులకు చీమకుట్టినట్లు కూడా అనిపించడం లేదని గ్యాస్ వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు,గిరిజన గ్రామాలలో, అరకులోయ మండల కేంద్రంలో స్టాకు గోడౌన్ ఏర్పాటు చేయకుండా వీధి వీధి తిరుగుతూ భారీ వాహనంలో భారత్ గ్యాస్ విక్రాయాలు జరుపుతున్నారని మార్గం మధ్యలో జరగరాని ప్రమాదం జరిగితే అధికారులదే బాధ్యత అంటూన గిరిజనులు ఆరోపిస్తున్నారు,గిరిజన గ్రామాలకు సరఫరా చేస్తున్న లక్ష్మి భారత్ గ్యాస్, మాడుగుల భారత్ గ్యాస్ ఏజెన్సీలు అమాయక గిరిజన ప్రాంతంలో వినియోగదారులకు తిప్పలు పెడుతున్నారని ఎస్.కోట లక్ష్మి భారత్ గెస్ ఏజెన్సీ,మాడుగుల భారత్ గ్యాస్ ఏజెన్సీలు బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని, అక్రమాలకు పాల్పడుతున్నారని స్థానిక గిరిజనులు ఆరోపణలు వినిపిస్తున్నాయి.గ్యాస్ బండ అసలు ధర కంటే అదనంగా వసూలు చేస్తున్నట్లు వినియోగదారులు ఆరోపిస్తున్నారు,భారత్ గ్యాస్ ఏజెన్సీలు మాత్రం 1050/– రూపాయల నుండి 1250/– వరకు అధిక ధరలకు గిరిజనుల వద్ద వసూళ్లు దందాకు పాల్పడుతున్నారని స్థానిక గిరిజనులు ఆరోపిస్తున్నారు,వినియోగదారులు అడిగిన ప్రశ్నలకు గ్యాస్ పుస్తకాలు లేవని, గ్యాస్ అడ్వాన్స్ బుకింగ్ లేదని, ట్రాన్స్ పోర్ట్ చార్జీల పేరుతో భారత్ గ్యాస్ ఏజెన్సీలు అక్రమంగా అన్యాయంగా వసూళ్ల దందకు పాల్పడుతున్నారని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. వినియోగదారులు ఫిర్యాదు చేసిన రెవెన్యూ యంత్రాంగం, సివిల్ సప్లై అధికారులు పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎస్.కోట లక్ష్మి గ్యాస్ ఏజెన్సీ,మాడుగుల భారత్ గ్యాస్ ఏజెన్సీలు గిరిజనులకు మోసాలకు పాల్పడుతుందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,పౌరసరపర అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రెవిన్యూ అధికారులు పట్టించుకోవటం లేదని,స్థానిక గిరిజనులు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వం విధించిన ధరలకే గ్యాస్ బండలు సరఫరా చేయాలని, అగ్ని ప్రమాదాలకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో గేస్ ఏజెన్సీలు సమాధానం చెప్పాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు,భారత్ గ్యాస్ ఏజెన్సీలపై శాఖ పరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని,స్థానిక గిరిజనులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులు, వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

# చెరువులు కబ్జాకు కేరాఫ్ – పార్వతీపురం

**ఇంత బరితెగింపు ఇంకెక్కడా లేదు -ఇంత జరుగుతున్నా అధికారులు ఏం చేస్తున్నారో అంతు పట్టటం లేదు**

**కొత్త కలెక్టరైనా చర్యలు చేపట్టాలి -లంకెల చెరువును పరిశీలించిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు**



**పార్వతీపురం పెన్ పవర్ జులై 8**

చెరువుల కబ్జాలు కేరాఫ్ ట పార్వతీపురంగా మారిందని ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరిశర్ల మాలతీ కృష్ణమూర్తి నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు జాగారాపు ఈశ్వర ప్రసాద్, రావు జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు, ఉపాధ్యక్షులు రాజేటి దయామణి,పట్టణ అధ్యక్షులు సిగడం భాస్కరరావు తదితరులు అన్నారు. సోమవారం పార్వతీపురం పట్టణంలోని ఆక్రమణలకు గురవుతున్న లంకెల చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా పార్వతీపురంలో ఉన్న చెరువులన్నీ కబ్జాకు గురికావడం విస్మయం కలిగిస్తోందన్నారు. కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ చెరువులు కళ్ళముందే కబ్జాకు గురికావడం, పక్కా భవనాలు నిర్మితం అవుతుంటే సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయితీ, మున్సిపల్ తదితర శాఖలకు చెందిన అధికారులు ఏమి చేస్తున్నారో అంతు పట్టడం లేదన్నారు. సర్వే నెంబర్ 15 లో ఉన్న 50 ఎకరాల లంకెల చెరువులో పక్కా భవనాలు నిర్మితం అవుతుండడం, చెరువు స్థలాన్ని ఆక్రమణ జరుగుతుంటే అధికారులు కనీస చర్యలు చేపట్టకపోవడం విడ్డూరమన్నారు. కొత్తగా వచ్చిన జిల్లా కలెక్టరైనా చెరువులు ఆక్రమణ పై చర్యలు చేపట్టాలని కోరారు. కొత్త ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఇటీవల చెరువుల ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టడం సంతోషదాయకమన్నారు. లంకెల చెరువుతోపాటు నెల్లిచెరువు, బిళ్ళబంద, లక్ష్మి నాయుడు చెరువు, దేవుడి బంధ తదితర చెరువుల్లో జరుగుతున్న ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

# వడ్డించేవాడు మనవాడు అయితే కడబంతిన ఉన్న మనవసమవుతుంది

**అన్ననానుడి నిజం చేసిన జీ.వీ.ఎం. సీ ఉన్నత అధికారులు**

**ఐదు వేల కోట్ల ఎన్.సీ.సీ ప్రాజెక్టుకు జీ.వీ.ఎం. సీ సాయికాంత్ వర్మ అక్రమ అనుమతులు**

**కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా విజయసాయి, కే.ఎన్.ఆర్ లదే జీ.వీ.ఎం.సీ.లో హవా**

**మాజీ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎర్రా శ్రీలక్ష్మి సిఫార్సు తో షార్ట్ ఫాల్ ను పక్కన పెట్టి డీమ్డ్ అప్రూవల్**

**అక్రమంగా వందల కోట్ల టీ డీ ఆర్ కు రంగం సిద్ధం**

**17 కోట్ల జీ.వీ.ఎం.సీ నిధులతో లే అవుట్లో రహదారులకు టెండర్**

**నాలా,వి ఎల్ టీ వసూలు చేయకుండా, కొండపో రంబోకు భూమికి అనుమతులు**

**జనసేన నేత పీతల మూర్తి యాదవ్**





**విశాఖ సిటీ, పెన్ పవర్,జులై 08 :**

మహా విశాఖ నగర పాలక సంస్థ ( జీ.వీ.ఎం.సీ ) కమీషనర్ సాయికాంత్ వర్మ రాష్ట్రంలో ప్రభు త్వం మారిన తరువాత కూడా వైసీపీ పెద్దలు విజయసాయి రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి జగన్ వ్యక్తిగత కార్యదర్శి కే.ఎన్.ఆర్ ల వత్తిడికి లొంగి వందల కోట్ల మహా పాపానికి ఓడికట్టారని జనసే న నేత పీతల మూర్తి యాదవ్ ఆరోపిం చారు. విశాఖ మధురవాడలోని అత్యంత వివాదాస్పద ప్రాజెక్టు అయిన ఎన్ సీ సీ భూములను అధికార దుర్వినియోగంతో చేజిక్కించు కొన్న విజయ సాయి రెడ్డి బినామీ అయిన మాజీ మంత్రి కొట్టు సత్యనారాయణ సోదరుడు కొట్టు మురళీ, కే ఎన్ ఆర్ బినీమీలకు నిబంధనలకు విరుద్ధంగా, చట్ట వ్యతిరేకంగా జీ.వీ.ఎం.సీ కమీ షనర్ సాయి కాంత్ వర్మ విల్లాల నిర్మాణాని కి తన చేతికి మట్టి అంటకుండా డీమ్ అప్రూవల్ వచ్చేట్టు వ్యవహరించారని సోమవారం ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆరోపించా రు. ఈ మేరకు జీ.వీ.ఎం.సీ.ప్రజా సమస్యల పరి ష్కార వేదిక లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

**షార్ట్ ఫాల్ గా వున్నా కమీషనర్ ఆమోదం...:** ఈ ప్రాజెక్టుక సంబంధించి అనుమతుల కోసం చేసిన దరఖాస్తును పరిశీలించిన టౌన్ ప్లానింగ్ అధికారులు ల్యాంగ్ ఎలియనేషన్ వివరాలు అందజేయాలని, రెవిన్యూ రికార్డులలో మార్పు లు చేయాలని,రోడ్ డెవలప్మెంట్ ప్లాన్ కు గిఫ్ట్ డీడ్ చేయాలని,నాళా,వీఎల్ టీ చెల్లింపులు జరపాలని,ఆ స్థలంలో ఉన్న నీటి కుంటల వివరాలు సమర్పించాలని షార్ట్ ఫాల్ గా పేర్కొన్నారు. ఈ వివరాలు అందజేసిన తరువాతే ప్లాన్ కు ఆమోదం తెలపాలని స్పష్టంగా పేర్కొం టూ కమీషనర్ సాయికాంత్ వర్మ లాగిన్ కు ఫైల్ ను పంపించారు. నిబంధనల ప్రకారం వెంటనే ఈ వివరాలు సమర్పించేంత వరకూ స్థలంలో పనులు ఆపాలని అదేశించాల్సిన కమీషనర్ అందుకు విరుద్ధంగా రెండు నెలలకు పైగా తన లాగిన్ లోనే ఏ నిర్ణయం తీసుకోకుండా వుంచేశారు.ఏప్రిల్ 24 వ తేదీన ఆ ఫైల్ కమీషనర్ లాగిన్ కు వస్తే ఇప్పటి వరకూ దానిపై ఆయన అవును అని కానీ కాదు అని కానీ చెప్పలేదు.వంద ఎకరాల అత్యంత కీలకమైన ఫైలుపై ఆయన ఏ నిర్ణయం తీసుకోకపోవడంతో 15 రోజుల తరువాత దానిని అనుమతించినట్లు భావిస్తారు.ఆ రకంగానే ఎన్ సీ సీ భూములకు సాయికాంత్ వర్మ వైసీపీ పెద్దల కోసం సహకరించారు అని మూర్తి యాదవ్ ఆరోపించారు.

**ఆరు వందల కోట్ల టీ.డీ.ఆర్. కు. పకడ్బందీగా స్కెచ్...:** అక్రమంగా అనుమతులు మంజూరు చేయడం తో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఎన్ సీ సీ భూముల్లో 43,500 గజాల స్థలం రహదారులకు పోయిందని రహదారి అబివృద్ధి ప్లాన్ ( ఆర్.డీ.పీ) లో నిర్ధారించి అందుకు నాలుగు రెట్లు అంటే 600 కోట్ల రూపాయల టీ.డీ.ఆర్ బాండ్ లు ఇవ్వడానికి సాయికాంత్ వర్మ రంగం సిద్దం చేశా రని మూర్తి యాదవ్ ఆరోపించారు. ప్రభుత్వం ఈ భూమిని 150 కోట్ల రూపాయలకు అప్పట్లో షేరింగ్ ప్రాతిపదికన ఏ పీ హౌసింగ్ బోర్డు ద్వారా విక్రయిస్తే జీవీఎంసీ అదే భూమికి 600 కోట్ల రూపాయల టీ డీ ఆర్ ఇవ్వడానికి ప్రణాళికలు రూపొందిండం లో ఆంతర్యం ఏమిటని మూర్తి యాదవ్ ప్రశ్నించారు. నిబంధనల మేరకు ఏ ప్రైవేటు భూమిలో అయిన లే అవుట్ అనుమతులు తీసుకోవాలంటూ అందులో 45 శాతం భూమి రహదారులు ,పార్కుకు వదిలేస్తా రని,విచిత్రంగా అలా వదిలిన భూమికి సాయి కాంత్ వర్మ టీ డీ ఆర్ ఇవ్వాలనుకోవడం క్షమించరాని నేరమని పేర్కొన్నారు.

**17 కోట్ల జీ.వీ.ఎం.సీ నిధులతో రహదారులు...:** ప్రైవేటు వ్యక్తులు బఢా బాబుల కోసం నిర్మించే విల్లాల ప్రాజెక్టుకు 17 కోట్ల రూపాయలు ప్రజలు పన్నుల రూపంలో జీవీఎంసీకి చెల్లించిన మొత్తంతో రహదారులు నిర్మించేందుకు అన్ని దశల్లో ఆమోదం తెలిసి టెండర్ పిలచారంటే దుర్వినియోగం ఏ స్థాయిలో జరిగిందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. విశాఖ నగరంలో లక్షల మంది ప్రజలు, విలీన గ్రామాల ప్రజలు సరైన రహదారులు లేక అల్లాడిపోతుండే, ప్రమాదాల కు గురై ప్రాణాలు కోల్పోతుంటే స్పందించని కమీషనర్ సాయికాంత్ వర్మ నగర శివారులోని విల్లాలపై ఇంత ప్రేమ చూపడం పై చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. ఇందుకోసం గతంలో అవినీతి ఆరోపణలతో జైలు కు వెళ్లి వచ్చిన ఐ.ఏ.ఎస్ అధికారి ఎర్రా శ్రీలక్ష్మి ప్రత్యేకంగా జీ.వో కూడా ఇచ్చారని చెప్పారు.అను మతులు రద్దు చేయాలి వేల కోట్ల కుంభకోణం గా మారిన ఎన్ సీ సీ భూముల్లో ప్రభుత్వ శాఖలు ఇచ్చిన అన్ని రకాల అనుమతులను రద్దు చేయాలని మూర్తి యాదవ్ డిమాండు చేశారు. సాయికాంత వర్మ ఇచ్చిన నిర్మాణ అనుమతులను నిలిపివేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. రుషికొండ ఐ.టీ టవర్స్ పక్కనే ఉన్న ఈ భూములను ప్రభు త్వం వెనక్కి తీసుకొని ఐ టీ పరిశ్రమ విస్తరణకు వినియో గించాలని కోరారు. ఈ .డీ.సీ.బీ.ఐ విచారణ ఈ భూ కుంభకోణానికి పాల్పడిన విజయసాయి రెడ్డి, కే నాగేశ్వర రెడ్డి, సింగపూర్ రమణా రెడ్డి, కొట్టు మురళీ తదితరుల వ్యవ హారాలపై ఈ డీ సీ బీ ఐ సంస్థలతో విచారణ జరిపించాలని మూర్తి యాదవ్ డిమాండు చేశారు. ఈ భూముల కేంద్రంగా పెద్ద ఎత్తున మనీ ల్యాండ్రింగ్ జరిగిందని, ఈ భూములకు ఫైనాన్స్ చేసిన యాక్సిస్ ఫైనాన్స్ సంస్థపై విచారణ జరపాలని కోరారు. తెలుగుదేశం కార్పోరేటర్లు నొల్లి నూకరత్నం,గొలగాని మంగవేణి,జోనల్ కో ఆర్డినేటర్ భైరెడ్డి పోతన్న రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రాజశేఖర్ రెడ్డి జయంతి పురస్కరించుకొని ఘన నివాళి





**గాజువాక: పెన్ పవర్,జూలై 8**

దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం పాత గాజువాకలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి అమర్నాథ్ ముఖ్యఅతిథిగా హాజరై అక్కడున్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ కట్ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హయాంలోనే ప్రజలకు మేలు చేకూరిందని, ప్రజా సంక్షేమము, రాష్ట్ర అభివృద్ధికి బీజం వేసింది వైయస్ రాజశేఖర్ రెడ్డి అయితే, దానిని కొనసాగించింది జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. వీరిద్దరూ ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి పని చేశారని అమర్నాథ్ చెప్పారు. ప్రస్తుతం పార్టీ అధికారంలో లేకపోయినా, ప్రజల పక్షాన నిలబడి పోరాడేందుకు పార్టీ శ్రేణులు, నాయకులు సిద్ధంగా ఉండాలని అమర్నాథ్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం చేసే అరాచకాలు మితిమీరుతున్నాయని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్ళీ వైసీపీ అధికారంలోకి రావడం ఖాయమని అమర్నాథ్ అన్నారు. ఈ సందర్భంగా వృద్ధులకు అమర్నాథ్ బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిప్పల దేవన్ రెడ్డి, తిప్పల వంశి రెడ్డి, గుడివాడ లతీష్ ,పల్లా చిన్న తల్లి, ధర్మాల శీను, సిరాట్ల వాసు, భోగాది సన్నీ, గౌస్, మొల్లి చిన్న యాదవ్, నక్క వెంకటరమణ, గొందేసి మహేశ్వర్ రెడ్డి, చిత్తాడ రమణ, గోవిందు, గొరుసు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అతిసార వ్యాధిపై అవగాహన సదస్సు



**గాజువాక పెన్ పవర్, జూలై 08**

మహా విశాఖ నగరపాలక సంస్థ 65వ వార్డు సంజీవ గిరి కాలనీలో సచివాలయం ఏఎన్ఎం ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు సంయుక్తంగా అతి సార వ్యాధిపై స్థానిక మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి 65వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బైపల్లి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వాతావరణంలో మార్పుల వలన సీజనల్ వ్యాధులు అనేవి ఎక్కువగా వస్తాయని అలాగే డెంగు మలేరియా వ్యాధులకు కారకాలైన దోమల పెరుగుదలను నిరోధించాలని దీనికి పరిష్కారం మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే మురుగునీటి కాలువలలో వాటర్ నిలవ లేకుండా చూసుకోవాలని సూచించారు అలాగే వేడి ఆహార పదార్థాలు తినడం వలన గోరువెచ్చని నీళ్లు తాగడం వలన ఆరోగ్యానికి మంచిది అని అవగాహన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వార్డ్ సెక్రటరీ కర్రీ కృష్ణ క్లస్టర్ ఇంచార్జ్ అంగ కృష్ణ తెలుగు యువత అధ్యక్షుడు కంచిపాటి అప్పలరాజు , మహిళా అధ్యక్షులు కాకి స్వరూప రాణి , గాజువాక బి సి సెల్ కార్యదర్శి పోతిన వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు సనపల ఢిల్లీశ్వరరావు, తెలుగు యువత కార్యదర్శి శుక్ల కామేశ్వరరావు, భాస్కర్ రావు, అనిల్ కుమార్, సచివాలయం శానిటేషన్ సిబ్బంది , ఆశ వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు ఎంపీడీవో కార్యాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

### ఎన్ ఆర్ ఈజీఏ నిధులు 33 లక్షలు కేటాయింపు -జెడ్పీ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 08**

ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర రూ 33 లక్షలు ఎన్ ఆర్ జీఈఏ నిధులు కేటాయించి ముంచంగిపుట్టు మండల ఎంపీడీవో కార్యాలయం ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సోమవారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ, ఎంపీడీవో కిరణ్ కుమార్ తో కలిసి కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ సుభద్ర మాట్లాడుతూ ప్రజా పరిషత్ కార్యాలయంలో చాల కాలంగా ప్రహరీ గోడలేక ఉద్యోగులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ నేపథ్యంలో ఎన్ ఆర్ ఈజీఏ నిధులు 33 లక్షలు కేటాయించటం జరిగిందన్నారు. త్వరితగతిన ప్రహరీ గోడలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మరావు, సర్పంచ్లు గంగాధర్, నరసింగరావు, ఎంపీటీసి నబ్బో, కమల, శుభలక్ష్మి, వైసిపి నాయకులు తిరుపతి, అర్జున్, సాదురాం, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవినీతిపరులకు జనసేన పార్టీలో స్థానం ఉండదు

### మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కొయ్యం బాలరాజు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 8**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో కొంతమంది వైసీపీ నాయకులు, ప్రజా ప్రతినిధులు జనసేన పార్టీలో చేరాలని విశ్వ ప్రయత్నం చేస్తూ ఉన్నారని, జనసేన పార్టీలో అవినీతిపరులకు స్థానం లేదని మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కొయ్యం బాలరాజు అన్నారు. మండల జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వారు మీడియాతో మాట్లాడారు.జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ క్రమబద్ధీకరణతో,క్రమశిక్షణ కలిగిన నాయకులు కార్యకర్తలతో పార్టీని స్థాపించి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ అంకితభావంతో పనిచేసేలా చేశారని ఇటువంటి క్రమబద్ధీకరణ క్రమశిక్షణ కలిగిన పార్టీలోనికి కలుపు మొక్కల వంటి అవినీతిపరులైన కొంతమంది వైసీపీ నాయకులు రావటం వలన పార్టీకి తీవ్ర నష్టం వాటిలే ప్రమాదం పొంచి ఉందని, అటువంటి అవినీతిపరులు మా జనసేన పార్టీలోకి రావడం మేము స్వాగతించమని ఖరాఖండీగా చెప్పారు.అరకు పార్లమెంట్ అధ్యక్షులు,పాడేరు ఇంచార్జ్ వంపూరి గంగులయ్య సారాధ్యంలో గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ పార్టీలో వ్యక్తులకు మాత్రమే స్థానం ఉంటుందని అన్నారు. అరాచకాలు, దౌర్జన్యాలు, దోపిడీలు,నీచ రాజకీయాలు చేసినటువంటి వ్యక్తులకు, ప్రజల ఆదరణ లేకుండా,ప్రజా వ్యతిరేకులకు జనసేన పార్టీలోకి ఎంట్రీ లేదని హెచ్చరించారు. మండల జనసేన పార్టీ నాయకులతో కలిసి, పంచాయితీలలో గ్రామాలలో విస్తృతంగా సమావేశాలు నిర్వహించి జనసేన పార్టీ బలోపేతానికి ఎంతో కృషితో పనిచేశామన్నారు. ప్రజా వ్యతిరేకత కలిగిన నాయకులను, అవినీతిపరులను పార్టీలో స్థానం కల్పిస్తే మండలంలో జనసేన పార్టీకి ముప్పు వచ్చే ప్రమాదం ఉందని, అటువంటి వారి వలన పార్టీకి నష్టం కలుగుతుందని అటువంటి వారిని పార్టీలోనికి రానివ్వమని అన్నారు.వైసిపి పాలనలో నాయకులుగా ప్రజాప్రతినిధులుగా ఉన్న కొంతమంది అవినీతిపరులు జనసేన పార్టీలోకి రావటానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని అటువంటి వారిని పార్టీలోకి స్వాగతించే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజ్ తో పాటు మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల సిద్ధార్థ మార్క్,జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యుడు గొర్లె వీర వెంకట్,జన సైనికులు రమణ, అనిల్ కుమార్,రాము,బాబీ,త్రినాథ్, కోటేశ్వరరావు,ఈశ్వరరావు, రఘు వంశి,పరమేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

## జీకే వీధి మండల కేంద్రంలో ఘనంగా వైయస్సార్ జయంతి





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 8**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడె కొత్త వీధి మండల కేంద్రంలో ఎంపీపీ బోయిన కుమారి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు.కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమం అంటే రాజశేఖర్ రెడ్డి గుర్తుకు వస్తారని అన్నారు. 108, ఆరోగ్యశ్రీ,పోడు భూములకు పట్టాలు,ఫీజు రిమెంబర్ మెంట్ వంటి అనేక కార్యక్రమాలు గుర్తుకొస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోయిన కుమారి తో పాటు వైస్ ఎంపీపీలు సప్ప గడ్డ ఆనంద్, లోత దేవుడు, స్థానిక సర్పంచ్ సుభద్ర, ఎంపీటీసీలు పసుపులేటి నాగమణి, రాజులమ్మ, ఈశ్వరమ్మ, కో ఆప్షన్స్ సభ్యులు దావూద్, నాయకులు కంకిపాటి గిరిప్రసాద్, వంతల అరుణ్ కుమార్,వనపల రాజేష్,ఎం మత్స్యరాజు, ప్రసాద్,లంబసింగి రమేష్,బాబి, నరేష్, రామారావు, శ్రీరాములు, రామ్మూర్తి, చందు,పవన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్సార్ కు ఘన నివాళులర్పించిన నగర మేయర్





**విశాఖ తూర్పు పెన్ పవర్ జూలై 8**

పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి ని పురస్కరించుకొని రెండవ జోన్ 13, 9 వ వార్డుల పరిధిలోని ఆరిలోవ లాస్ట్ బస్ స్టాప్ వద్ద, జోడిగుడ్లిపాలెం తదితర ప్రాంతాలలో ఆయా వార్డు కార్పొరేటర్లు కెల్లా సత్యనారాయణ సునీత స్వాతి దాస్ లతో కలిసి ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యుదయానికి, సంక్షేమానికి ఎంతో కృషి చేసి వారి మనలను పొందిన మహోన్నత వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా రాష్ట్రం అంతా ఒక పండుగ వాతావరణంలో ఆయన కు నివాళు లర్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే తొమ్మిదవ వార్డులో ఆయన విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి పేద ప్రజలకు దుప్పట్లు పంచడం జరిగిందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కోలా గురువులతో పాటు తోపాటు వైఎస్ఆర్సిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 36 ఫిర్యాదులు

**అనకాపల్లి, పెన్ పవర్, జులై 8**

జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సెల్ సిస్టం)కు 36 ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ జారీ చేశారు. అనకాపల్లి, జిల్లా పోలీసు కార్యలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఫిర్యాదులు వచ్చాయి. ప్రధానంగా ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు మరియు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఎస్పీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్రబాబు, ఎస్సై దివ్య పాల్గొన్నారు.







# నూతన భవన నిర్మాణ కార్మిక సంఘం ఏర్పాటు.సి.ఐ.టీ.యు.







**విశాఖ సిటీ, పెన్ పవర్, జులై 08**

భీమిలి నియోజకవర్గ పరిధి సోమవారము ఉదయం భావన నిర్మాణ కార్మికలు ఐక్యంగా పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును కాపాడు కోవ లసిన భాధ్యత ఆ కార్మికులు పై వుందని సి ఐ టీ యు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్ తెలియజేశారు. మధురవాడ ప్రాంతంలో తాపీ పనిచేస్తున్న లేబర్ కాంట్రాక్టర్లు సి.ఐ.టీ.యు అనుబంధంగా శ్రీ దుర్గా భవన నిర్మాణ కార్మిక సంఘం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జీ వి ఎం సి 5వ వార్డు స్వతంత్ర నగర్ లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం సోమ వారం నిర్వహిం చా రు.అనంతరం శ్రీ సాయి సూర్య ఫ్యాంక్షన్ హాల్ లో సంఘం సర్వ సభ్య సమావేశం జరి గింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆర్ కె ఎస్ వి కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ అసంఘటి త కార్మికులు ఇటువంటి అనేక సంఘాలు పెట్టు కొని ఉమ్మడి సమస్యలతో పాటు తమ వ్యక్తి గత సమస్యలపై అవగహన కలిగి ఉండాలని కోరారు. ప్రభుత్వా లు బిల్డింగ్ మెటీరియల్ ధరలు ఆకాశాన్ని అం టే విధంగా పెంచీ పనులు లేకుండా చేస్తుందని తెలియజేశారు.వీటి తో పాటు సామాన్యులకు అందుకోలేని విధంగా భూములు,రిజిస్ట్రేషన్ పన్నులు పెంచి భారాలు వేసిందని తెలియ జేశారు.కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలు అయ్యేవని అని అన్నారు. గత తెలుగుదేశం వై.ఎస్.ఆర్సి.పి ప్రభుత్వాలు సంక్షేమ బోర్డులో కార్మికుల కష్టార్జి తం తో పోగేసిన సంపదను కార్మికులకు, బోర్డు సభ్యులకు చెప్పకుండా వేల కోట్లు వాడేసారని, ఇది అన్యాయాన్ని ఎదుర్కొ నే పోరాటంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి.ఐ.టి.యు జోన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి కొండమ్మ, పి. రాజ్ కుమార్, విశాఖ జిల్లా ఇన్ వర్కర్స్ అసోసియే షన్ ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాసు, సి.ఐ.టి. యు ఉపాధ్యక్షులు డి అప్పలరాజు పాల్గొన్నా రు.అనంతరం నూతన కమిటీని అధ్యక్ష కార్యద ర్శులుగా ఎం అప్పన్న, టి రామకృష్ణ, బి రమ ణ ,ఏ రాము, జి భాస్కరరావు, ఎన్ ఈశ్వరరా వు, కే ప్రసాద్ బాబు, బి పాపారావు, వి.సింహాచ లం, ఎస్ అనంత రావు కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్ ను కలిసిన నర్సీపట్నం జనసేన పార్టీ నాయకులు....



**నాతవరం పెన్ పవర్ ( జులై 08)**

పౌరసరఫరా శాక మంత్రి, జనసేన పార్టీ పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ ను నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు సోమవారం తెనాలిలో కలిశారు.నర్సీపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర ఆధ్వర్యంలో వీరంతా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు.అనంతరం నియోజకవర్గంలో పార్టీ విషయాలను మనోహర్ అడిగి తెలుసుకోవడం జరిగింది.జనసేన పార్టీ బలోపేతంకు అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్,గొలుగొండ మండల సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ,టౌన్ నాయకులు మారిశెట్టి రాజా,చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో..

## వైయస్సార్ 75వ జయంతి వేడుకలు



గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 8

జీవీఎంసీ 92వ వార్డు, పద్మనాభనగర్ లో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు బెహరా భాస్కర రావు చేతుల మీదుగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వృద్ధులకు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 92వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామి నాయుడు, కంపర సత్తిబాబు, సాలాపు మారయ్య, కంపర కోటేశ్వరరావు, నీలాపు శ్రీనివాస్ రెడ్డి, కంపర రామకృష్ణ, దవల మోహన్, కరణం కన్నారావు, సాలాపు ఈశ్వరరావు, రాపర్తి అప్పారావు, సీరపు శంకరరావు, మనోహర్, భాస్కరరావు, రాజన్న, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు, గృహసారధులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యంలో..

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు





ఎన్ఏడి, పెన్ పవర్, జులై 8

అపర భగీరధుడు, ఆరోగ్యశ్రీ సృష్టికర్త, పేదల బాంధవుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం, వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం, మర్రిపాలెం కూడా లేఅవుట్ ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాలతో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన చేసిన సేవలను నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రీజినల్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, జీవీఎంసీ మాజీ కోఆప్షన్ సభ్యులు బెహర భాస్కరరావు, నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు పేడాడ రమణి కుమారి, కార్పొరేటర్లు, క్లస్టర్ కన్వీనర్లు శ్రీ భోగవిల్లి నాగభూషణం, గేదెల మురళీకృష్ణ, పల్లా ఎర్ని కుమార్, వార్డ్ ఇంచార్జ్ దొడ్డి కిరణ్, చుక్క ప్రసాద్ రెడ్డి, వార్డ్ అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, గొర్లె అప్పలస్వామి నాయుడు, ఐతంశెట్టి గోపి, నమ్మి శ్రీను, పిన్నింటి అప్పలరాజు, ఆడారి శ్రీనివాసరావు, రేవళ్ల సత్యనారాయణ, కేబుల్ వాసు, జి ఎల్ వి నరేష్, సీనియర్ నాయకులు దాడి సత్యనారాయణ (డిపో), ఆళ్ల పైడిరాజు, చుక్కా వరలక్ష్మి, మల్ల శ్రీను, కరకవలస సంతోష్, కోట్నాన రవి వెలగాడ రాజు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆదేశాలతో..

## వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమం

గోపాలపట్నం, పెన్ పవర్, జులై 8

విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో మహానేత స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం పరిశీలకులు మరియు రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు పేడాడ రమణికుమారి పాల్గొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా విశాఖ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో విశాఖ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ కార్యాలయం, మర్రిపాలెం, ఉడా లేఔట్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పేడాడ రమణికుమారితో పాటు డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, మాజీ జీవీఎంసీ కో ఆప్షన్స్ సభ్యులు బెహరా భాస్కరరావు, రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, పార్టీ మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, మాజీ రాష్ట్ర మరియు మాజీ బిసి కార్పొరేషన్ చైర్మనలు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, జే సి ఎస్ మండల కన్వీనర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

### సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి -జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాఖ సిటి, పెన్ పవర్, జూలై 8

శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన నిర్వహించే సింహాచలం గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గత అనుభవా లను దృష్టిలో ఉంచుకొని గిరి ప్రదక్షణలో పాల్గొ నే భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్తకుం డా చూడాలని సూచించారు. కలెక్టర్ కార్యాల య సమావేశ మందిరంలో భక్తుల గిరి ప్రదక్షిణ ఏర్పాట్లపై సమన్వయ అధికారులతో సోమవా రం కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్బంగా కలె క్టర్ మాట్లాడుతూ జూలై 20 తెల్లవారు జాము నుంచి 21 సాయంత్రం వరకు కొండదిగువ తొలి పావంచా వద్ద భక్తులను, ట్రాఫిక్ ను క్రమబద్దీ కరణకు పోలీస్ బందోబస్తు, పోలీస్ శిబిరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటుచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. క్యూలైన్లు, రద్దీ ప్రదేశాలు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు, తోపులాటలు లేకుండా గట్టి బందోబ స్తును ఏర్పాటుచేయాలని పోలీస్ అధికారులు కు సూచించారు.లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు,మరుగు దొడ్లు, పారిశుధ్యంతో పాటు రద్దీ ప్రదేశాల్లో లైటింగ్ ఏర్పాట్లు చేయాలని జీ.వీ.ఎం.సి అధికారులను ఆదేశించారు. ఆలయ ఈ.ఓ సూచనల మేరకు అవసరమైన అంబులెన్సులు, వైద్య శిబిరాలు ఏర్పాటుచేయాలని, అలాగే ఓ.ఆర్.ఎస్ ప్యాకె ట్లు, మందులతో పాటు ఒక వైద్యుడు, ఏఎన్ఎం లేదా ఆశా వర్కర్లను శిబిరాల వద్ద ఉంచాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. భక్తులు ప్రదక్షణ చేసే ప్రాంతాలతో పాటు రద్దీ ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ కొనసాగాలని, అవ సరమైన జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని ఈ.పి.డి.సి.ఎల్ అధికారులను ఆదేశించారు. అప్పుఘర్ వద్ద అధిక



సంఖ్యలో భక్తులు స్నా నాలు చేయు సమయంలో ఏ విధమైన నీటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు మైక్ ద్వారా జాగ్రత్తలు చెప్పాలని, గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధి కారులను కలెక్టర్ ఆదేశించారు. మద్యం సేవించే వారితో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్య గా 20,21వ తేదీల్లో మద్యం షాపులను మూ యించాలని ఎక్సయిజ్ డిపార్ట్మెంట్ అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్ధం అవసర మైన బస్సులను నడపాలని ఆర్.టి.సి అధికా రులను కోరారు. స్వామి వారి కొండపై అగ్ని మాపక యంత్రం, ఫైర్ ఎక్సంగ్విషర్స్ తో పాటు అదనపు సిబ్బందిని అందుబాటులో ఉండాల ని తెలిపారు. గిరి ప్రదక్షణ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మరుగుదొడ్లతో పాటు రహదారి లో ఉండే పాఠశాలలు, కళ్యాణ మండపాల్లోని మరుగుదొడ్లను వినియోగించుటకు ఈఓ చేసిన



ప్రతిపాదనను పరిశీలించి తెలియజేయాలని కలెక్టర్ ఈఓను సూచించారు. సమాచార శాఖ, పోలీస్ శాఖ సిబ్బంది కమాండ్ కంట్రోల్ వద్ద ఉండాలని, ఆర్.డి.ఓ పర్యవేక్షణ చేస్తారని చె ప్పారు. అధికారులు అందరూ ఇంటి కార్యక్ర మం లా భావించి, సమన్వయంతో పనిచేసి విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ పోలీస్ కమిషనర్ ఫక్కీరప్ప, జీ.వీ.ఎం.సీ అదనపు కమిషనర్ కె. ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె. మయూ ర్ అశోక్, సింహాచలం దేవస్థానం ఆలయ ఈఓ ఎస్. శ్రీనివాసమూర్తి,, జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్. డీ. ఓలు డి.హుస్సేన్ సాహెబ్, ఎస్.భాస్కర్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. పి.జగదీశ్వరరావు, ఈ.పి.డి.సి ఎల్.ఎస్.ఈ మహేంద్రనాథ్, డి.ఐ.పి.ఆర్.ఓ ఎస్. వి. రమణ, ఇతర జీ.వి.ఎం.సీ, పోలీస్, జిల్లా అధికారులు, ఆలయ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికీ ఆధార్ - పదేళ్ళు దాటితే తప్పనిసరి ధృవీకరణ

### ఆధార్ లేక ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదు

### నేటి నుండి డోర్ టు డోర్ సర్వే -జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్

స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,
పెన్ పవర్,జూలై 08



జిల్లాలో ప్రతి ఒక్కరికీ ఆధార్ చేయించాలని, ఇదివరకే ఆధార్ నమోదై పది సంవత్సరాలు దాటినవారికి మరోసారి అధార్ అప్డేట్ చేయించి బయో మెట్రిక్ చేయించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఎంపిడిఒలను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలక్టరేట్ నుండి ఐటిడిఎ పిఒలు,అన్ని మండలాల ఎంపిడిఓలు,తహసిల్దార్లతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ఆధార్ లేక ఏ ఒక్కరూ ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని స్పష్టం చేసారు.సచివాలయాల ఫరిధిలో, ఎఎన్ఎం లు మినహా సచివాలయ సిబ్బందిని వినియోగించి మరోసారి ఇంటి ఇంటి సర్వే నిర్వహించాలని, తద్వారా ఆధార్ అవసరమైన వారిని,నవీకరణ అవసరమైన వారిని,బాల ఆధార్ కలవారిని గుర్తించి, అవసరమైన కిట్స్ గూర్చి నివేదిక అందజేయాలని,అదేవిధంగా మండలంలో ఎప్పుడు ఎక్కడ ఆధార్ క్యాంప్ నిర్వహించేది షెడ్యూల్ తయారుచేసి ప్రజలలో విస్తృత ప్రచారం గావించాలని సూచించారు.లేట్ బర్త్ రిజిస్ట్రేషన్ వల్ల 2023 మే ఒకటి నాటికి 33,245 మందికి ఆధార్ చేయాల్సి ఉండగా నేటి వరకు 29,870 మంది నుండి విన్నపాలు వచ్చాయని, ఐతే వాటిలో 28,090 మందికి ఆధార్ ఆమోదించగా మిగిలినవి వివిధ సాంకేతిక కారణాలతో తిరష్కరణకు గురైనందున సుమారు 5,164 మందికి ఆధార్ పెండింగ్ ఉన్నట్లు తేలిందని వివరించిన కలెక్టర్ ఇంటి ఇంటి సర్వే ద్వారా గుర్తించి అందరికీ ఆధార్ అందించాలన్న సంకల్పంతో పని చేయాలని సూచించారు.కొంత మంది వద్ద పూర్తి డాక్యుమెంట్లు లేక, విధ్యుత్, సిగ్నల్ సమస్యలు, అనేక సార్లు దరఖాస్తు చేయటం, డూప్లికెట్లు కావటం, ఆధార్ కార్డులు అందకపోవటం లాంటి సమస్యలతో ఆధార్ లేకుండా ఉన్నారని,వాటిని గుర్తించి సరిచేయాలని కలెక్టర్ సూచించారు.అదేవిధంగా బాల అధార్ పొందినవారు ఐదు సంవత్సరాలు,15 సంవత్సరాల వయసులో ఒకసారి తిరిగి ఆధార్ బయో మెట్రిక్ చేయించాలని,లేకుంటే విద్యా పరంగా వారు ప్రభుత్వ పథకాలకు దూరమయ్యే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఇటీవల జరిగిన ఎన్నికలలో అయిన ఖర్చుకు సంబంధించిన బిల్లులను వెంటనే సమర్పించాలని,ఎన్నికల రిటర్నింగ్ అధికారులను, నియోజక వర్గ ప్రధాన కేంద్రం తహసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు.అదేవిధంగా గత 2022, 2023 లలో జరిగిన వరదలకు సంబంధించి ముంపు మండలాల తహసిల్దార్లు డిసి బిల్లులు డ్రా చేసినవారు వెంటనే ఏసీ బిల్లులు పెట్టాలని, యుటిలైజేషన్ పత్రాలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట్, డిఆర్ఓ బి. పద్మావతి,డిపిఓ కొండల రావు, డివిజనల్ పంచాయతి అధికారి వి.ఎస్. కుమార్, జిల్లా విద్యా శాఖాధికారి పి. బ్రహ్మాజీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ బాష, వార్డు సచివాలయాల జిల్లా కో ఆర్డినేటర్ కే.సునీల్, పిఎంయు ప్రోగ్రాం అధికారి రామ్ గోపాల్, ఐటిడిఎల నుండి ప్రాజెక్ట్ అధికారులు వి.అభిషేక్, సూరజ్ గనోరే,మండలాల నుండి ఎంపిడిఓలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## జోన్ 8 పబ్లిక్ గ్రీవెన్స్ 8 ఫిర్యాదులు





వేపగుంట, పెన్ పవర్, జులై 8

జోన్ 8 పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్కు 8 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని జోనల్ కమిషనర్ కె హేమావతి పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. గ్రీవెన్స్ ఫిర్యాదులు నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించారు. నేటి ఫిర్యాదుల్లో ప్రధానంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 4, ఈఈకి 2, ఏ ఎమ్ హెచ్ ఓ కి 2 వచ్చాయి. జెడ్సి ఫిర్యదుదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సానుకూలంగా స్పందించి, సత్వర న్యాయం అందించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ కృష్ణంరాజు, టౌన్ ప్లానింగ్ డిపిఓ తేజేశ్వరరావు, జీవీఎంసీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

కూటమి విజయంలో భాగస్వాములైన వారికి..

## ధన్యవాదాలు తెలిపిన అధ్యక్షులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్





పెందుర్తి, పెన్ పవర్, జూలై 8

జీవీఎంసీ 88వ వార్డు, పెందుర్తి నియోజకవర్గం, వెద్దుల్ల నరవ కూటమి విజయానికి భాగస్వాములైన ప్రతి ఒక్కరికి వార్డు అధ్యక్షులు వబ్బిన జనార్ధన శ్రీకాంత్ ధన్యవాదాలు తెలిపారు. టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఆత్మీయ సమావేశనికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ఘన విజయానికి సహకరించి, ఎలక్షన్ టైంలో నిర్విరామంగా పనిచేసిన జనసేన పార్టీ సభ్యులను అభినందిస్తూ, తెలుగుదేశం పార్టీ మరియు బిజెపి సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తూ స్థానిక సమస్యలపై చర్చించారు. గత 5 సంవత్సరాల వైసిపి పాలన వల్ల రాష్ట్రం అభివృద్ధి, ప్రజల యొక్క ఉన్నతి, వెనకబాటుతనానికి గురైందని, మన రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకొని రావడానికి కొన్ని సంవత్సరాలు టైం పడుతుందన్నారు. మనందరం కూడా పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకై జనసేన పార్టీని అభివృద్ధి చేస్తూ, ప్రజా సమస్యలపై అవగాహన పెంచుకొని, సమస్యల పరిష్కారానికి మన ప్రజాప్రతినిధులతో మాట్లాడి అధికారులతో చర్చించి మనకు ఘనవిజయాన్ని ఇచ్చిన ప్రజలకు బాధ్యతగా వారి ప్రతి సమస్యపై మనము స్పందించాలన్నారు. స్థానికంగా మనకు ఏమైనా సమస్యలు ఉంటే నా దగ్గరకు తీసుకొని వచ్చినట్లయితే మనందరం కూర్చొని ఆ సమస్యలను మన పార్టీ పెద్దల వద్దకు తీసుకుని వెళ్లి సమస్యలు పరిష్కరించుకుందామని ముఖ్యంగా మన గ్రామ అభివృద్ధి మన వార్డు అభివృద్ధి మన నియోజకవర్గ అభివృద్ధిలో మనం క్రియాశీలకంగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సర్వసిద్ధిరాజు, నూకరాజు, శ్రీను, కార్తీక్, మరియు వార్డు నాయకులు చందక చిన్నారావు, బలిరెడ్డి ప్రసాద్, లింగం వాసు, ప్రవీణ్, అశోక్, చలం, గవర శ్రీను పాల్గొన్నారు.

## పాత గోపాలపట్నంలో పర్యటించిన పచ్చిమి ఎమ్మెల్యే గణబాబు





గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 8

జీవీఎంసీ 91వ వార్డు, పాత గోపాలపట్నంలో విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు పర్యటించారు. అపార్ట్మెంట్స్ కి డ్రైనేజీ సమస్యపై అధికారులతో చర్చించి, పరిష్కరించాలని సూచించారు. అదేవిధంగా వీధి దీపాలు ఎలక్ట్రికల్ సమస్య, నీటి సమస్యలపై స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా తక్షణమే వాటన్నిటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వార్డు పర్యటనలో జోనల్ కమిషనర్, జూన్ 8 అధికారులు, పట్నాల అరుణ్ సత్తిరాజు, అనూష , శ్రీ కుమార్, కనకకుమార్ , అల్లం రమేష్, శేఖర్, సాధు, నరేంద్ర, వర్మ, టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## కమనీయం అప్పన్న కల్యాణం సింహాచలం

సింహాచలం, పెన్ పవర్, జులై 8

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.





# సమస్యల పరిష్కారానికే ఈ వేదిక... కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

11

**పార్వతీపురం పెన్ పవర్ జూలై 08:**

ప్రతీ సమస్యను సత్వరం పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. ప్రజలు చాలా దూరం నుండి తమ సమస్యలను చెప్పుకోవడానికి వస్తున్నారని, ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి,ప్రతీ దరఖాస్తుదారుని సమస్యకు పరిష్కారం చూపించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవ నాయుడు, ఆర్డీవో హేమలత లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 170 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో అందిన దరఖాస్తులు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పార్వతీపురం మండలం 20, 21వ వార్డ్ జనశక్తి కాలనీ లో నివాసము ఉంటున్న యోగిరెడ్డి. శాంతం నాయుడు వారి యొక్క గృహము పైన ఎవరి అనుమతి లేకుండా ఎయిర్టెల్ టవర్ నిర్మించి ఉన్నారని, ఆ టవర్ వల్ల రేడియేషన్ ప్రసరించి చుట్టుపక్కల ఉన్న వారందరికీ మానసిక, శారీరిక ఆరోగ్య సమస్యలు కలుగుతున్నాయని, క్యాన్సర్ వంటి ప్రాణాంతకరమైన జబ్బులు వస్తున్నాయని, కావున సెల్ టవర్ యొక్క నిర్మాణాన్ని తొలగించాలని ఎం. రాజేష్, ఇతరులు దరఖాస్తు అందజేశారు. జియ్యమ్మవలస మండలం నిడగళ్ల గ్రామానికి చెందిన ఎ. గంగారావు మా గ్రామ పాఠశాలలో మంచి సౌకర్యాలు ఉన్నప్పటికీ పాఠశాలలో చదువుతున్న 3,4,5వ తరగతి పిల్లలను దగ్గరలో గల ఆశ్రమ పాఠశాలకు తరలించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, మా పిల్లలు చాలా చిన్నవారని, వారి దైనందిన కార్యక్రమాలు



వారి సొంతంగా చేసుకోలేరని, మా గ్రామ పాఠశాలలోనే మేము చదివించుకుంటామని వినతి పత్రం సమర్పించారు.

జకురుపాం మండలం బియ్యాల వలస గ్రామ పరిధిలో 60 ఎకరాల కొండపోడు భూమిని ఐదు గ్రామాల ప్రజలు 30 మంది గిరిజనులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఫారెస్ట్ అధికారులు ఈ భూమి ప్రభుత్వం వారిదని మాకు చెప్పి ఉన్నారు, కావున ఆ యొక్క కొండపోడు భూమిని గిరిజనులకు మంజూరు చేయాలని ఎ.రామారావు, గ్రామ ప్రజలు కోరారు. వీరఘట్టం మండలం కంబర గ్రామానికి చెందిన రాజాన విజయ్ కుమార్ సర్వేనెంబర్ 396లో 0. 35 సెంట్లు భూమిని ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరారు. పార్వతీపురం మండలం చిన్న బొండపల్లి గ్రామానికి చెందిన పి.పూర్ణిమ యం.13.67 సెంట్లు మరియు పల్లము భూమి 20.93 సెంట్లు ఉన్నట్టు రెవెన్యూ రికార్డుల్లో నమోదయిందని, ప్రభుత్వం వారు నుండి వచ్చే పథకాలకు నాకు అందడం లేదని కావున రెవెన్యూ రికార్డుల్లో గల తప్పులను సవరించాలని వినతి పత్రం సమర్పించారు. సీతంపేట మండలం పులిపుట్టి గ్రామానికి చెందిన లిమ్మల. సోములు సర్వేనెంబర్ 33 లో రెండు ఎకరాల భూమికి డి పట్టా మరియు ఆర్ ఓ ఆర్ పుస్తకము ఇచ్చి ఉన్నారని, కానీ ఇంతవరకు అడంగలలో నమోదు కాలేదని నా యొక్క భూమి అడంగలలో నమోదు చేయాలని అర్జీ అందజేశారు.

జసీతంపేట మండలం పులి పుట్టి గ్రామానికి చెందిన బిడ్డిక. సురేంద్ర సర్వే నంబర్ 35లో 1. 89 సెంట్లు పోరంబోకు భూమిని గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నానని, నా భూమిని వేరే వారు ఆక్రమణకు పాల్పడుతున్నారని, నా భూమికి రీ సర్వే జరిపించి బి పట్టా మంజూరు చేయాలని దరఖాస్తు అందజేశారు. కురుపాం మండలం తిత్తిరి గ్రామానికి చెందిన బి. లక్ష్మణయ్య టొంపల పాడు గ్రామంలో ఉన్న స్కూల్ కి కాంపౌండ్ వాల్ నిర్మాణం చేసియున్నానని, దానికి సంబంధించిన బిల్లులు ప్రభుత్వం వారు మంజూరు చేయాలని వినపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, బి. సి వెల్ఫేర్ అధికారి ఎస్. కృష్ణ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పి. డి. రామచంద్ర రావు , జిల్లా ప్రణాళికా అధికారి పి. వీర రాజు, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, డి. ఆర్. డి. ఏ పి. డి వై. సత్యం నాయుడు, జిల్లా విద్యా శాఖాధి కారి జి.పగడాలమ్మ, జిల్లా పంచాయతీ ఇంగనీరింగ్ అధికారి కృష్ణాజీ ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సార్... ప్రాథమిక పాఠశాలలను మంజూరు చేయరూ...!

**విద్య శాఖ అధికారులకు రేవళ్లు సర్పంచ్ గ్రామస్తులు వినతులు.**



**కొయ్యూరు పెన్ పవర్ జూలై 8**

సుమారు 250 మంది ప్రాథమిక విద్యాభ్యాస స్థాయి విద్యార్థులు గల రేవల్ల పంచాయితీ కేంద్రంలో ప్రాథమిక పాఠశాల లేక విద్యార్థులు విద్యాభ్యాసానికి దూరమవుతున్నారని, అధికారులు స్పందించి రేవల్ల గ్రామానికి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మంజూరు చేయాలని కోరుతూ సర్పంచ్ జనుమూరి వెంకటలక్ష్మి, టిడిపి నేతలు మట్టపర్తి అప్పలరాజు చావాకుల స్వామి, తదితరులు మండల విద్యాశాఖ అధికారి రాంబాబుకు వినతిని అందించారు.గ తేడాది వరకు రేవల్ల గ్రామంలో గల లూథరన్ ఎయిడెడ్ పాఠశాల అనివార్య కారణాలతో మూత పడిందని, అప్పటినుండి గ్రామంలో పాటు చుట్టుపక్కల గల పంచాయితీ పరిధి గ్రామాల్లోని విద్యార్థులంతా కొయ్యూరు కాకరపాడు రాజేంద్రపాలెం తదితర సూదుర ప్రాంతాలకు ప్రతిరోజు రాకపోకలు సాగించవలసి వస్తుందని వాపోయారు. దీనితో వర్షాకాలం విద్యార్థులు మరిన్ని అవస్థలు పడక తప్పడం లేదన్నారు. ఈ కారణంగా కొంతమంది తల్లిదండ్రులు ఆందోళనకు గురై తమ పిల్లలను దూర ప్రాంతంలోని పాఠశాలలకు పంపించక పోవడంతో, గ్రామంలో పాఠశాల లేకపోవడంతోను ఆ విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా విద్యాశాఖ అధికారికి కూడా వినతులు పంపించనున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను నెలకొల్పాలని కోరుతున్నారు.

## పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం




**గాజువాక: పెన్ పవర్, జూలై 08**

జీవీఎంసీ 66వార్డు లో ఇందిరా కాలనీలో డయేరియా, జ్వరాలు, శుభ్రత పరిశుభ్రత పై, హెల్త్, జీవీఎంసీ, సంబంధిత అధికారులతో, తెలుగుదేశం జనసేన సంబంధించిన నాయకులతో, ఇందిరా కాలనీ మహిళలతో ఇంటింటికి వెళ్లి అవగాహన సదస్సు ఏర్పాటు చేయటం జరిగింది, హెల్త్ డిపార్ట్మెంట్, జీవీఎంసీ, 66వ వార్డు తెలుగుదేశం నాయకులు, తెలుగుదేశం మహిళా నాయకులు, జనసేన నాయకులు, తెలుగు యువత, పాల్గొన్నారు, వార్డులో అపరిష్కృతంగా ఉన్న సమస్య సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. పరిష్కారం కానీ సమస్యలు ఏమైనా ఉంటే పల్లా శ్రీనివాసరావు ఆఫీస్ తెలపాలని కోరారు .నిరంతరం ప్రజల కొరకు కూటమి నాయకులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ప్రతి ఒక్కరు తెలియపరిచారు, అలాగే అన్నిటికన్నా ముఖ్యం ఆరోగ్యం కాపాడుకోవడం విషయంలో అశ్రద్ధ చేయొద్దు మీకు ఎప్పుడు నిరంతరం హెల్త్ డిపార్ట్మెంట్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి ఘన నివాళి

**గాజువాక : పెన్ పవర్, జూలై 08**

జీవీఎంసీ72వ వార్డులో వైఎస్ఆర్సిపి కార్యాలయం శ్రీనగర్ కూడలి లో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా 72వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు సిరట్ల శ్రీనివాస్ , వైఎస్ఆర్సిపి నాయకులు మరియు కార్యకర్తలు డాక్టర్ వైఎస్ఆర్ చిత్రపటానికి , పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజాన వెంకట్రావు, మధుసూదన్ రెడ్డి, ఆర్టీసీ రాజు, రామిరెడ్డి, ఆదిలక్ష్మి, జానకి, కుమార్ సాయి, జగన్, శ్రీరాములు, మింది వెంకట్రావ్, స్వామి నాయుడు, మధు, చందు, సాయిరాం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## "గిరిజన గ్రామాలు కు మంచి నీటి బోర్లు వెయ్యాలి, బి టి రోడ్లు వెయ్యాలి

**ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా**

**కురుపాం పార్వతీపురం : పెన్ పవర్ జూలై8**

కురుపాం మండలంలో బుడ్డిడిగూడ, తీయ్యాలగూడ, తాడి గండ, జలుబు గూడ, మామిడి మాను గూడ, చింత మాను గూడ, కొత్తూరు గూడ, కేదారి లంక, గ్రామాలకు మంచినీటి సౌకర్యం కల్పించాలి అని, రోడ్లు వెయ్యాలని డిమాండ్ చేస్తూ సుందరయ్య భవన్ నుంచి ర్యాలీగా వెళ్లి,కలక్టర్ కార్యాలయము వద్ద గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్నా, చేశారు ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా నాయికు లు ఎం. శ్రీను, అడ్డమేశ్వరావు మాట్లాడుతూ కురుపాం, గుమ్మ లక్ష్మీ పురం మండలాల గిరిజనుల కు మంచినీటి సౌకర్యం ఇంత వరకూ కల్పించడం లేదు అని అన్నారు, గిరిజనులు మంచినీరు లేక పోవడంతో గెడ్డలు, వాగులు, వంకలు నీరు తాగుతున్నారు అని వాటివల్ల మలేరియా, డయేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాలు గిరిజన ప్రాంతంలో విపరీతంగా వస్తున్నాయని అన్నారు, కురుపాం, గుమ్మ లక్ష్మీ పురం, పార్వతీపురం లలో ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పటిల్ లు నిద్రపోయాయని అన్నారు, గిరిజనులు కు సరైన వైద్యం అందక చనిపోతున్నారు అని అన్నారు అలాగే పై గిరిజన గ్రామాలకు రోడ్లు సౌకర్యం




కూడా లేదని ఎవరికైనా ఆరోగ్యం బాగాలేక పోతే డోలీలు తో క్రిందికి తీసుకు రావాలని అన్నారు ఇప్పటి కైనా గిరిజనులు కు మంచి నీటి సౌకర్యం, రోడ్లు సౌకర్యం కల్పించాలి అని అన్నారు లేక పోతే రానున్న రోజుల్లో గిరిజనులు ను కదిలించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరంచారు అనంతరం పి ఓ విస్ణు చరణ్ కి మెమొరాండం ఇచ్చారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొల్లి గంగు నాయుడు, సాంబ మూర్తి, వుమా పాల్గొన్నారు.

## కలెక్టర్ పిలుపు కుష్ఠు వ్యాధి నిర్మూలనకు సమష్టి కృషి చేయాలి

**పోస్టర్ ఆవిష్కరణ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**జూలై 18 నుంచి ఆగస్టు 02 వ తేదీ వరకు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం**




**విశాఖ సిటి, పెన్ పవర్, జూలై 08**

కుష్ఠు వ్యాధి నిర్మూలనకు అధికారులంతా సమష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధి ర ప్రసాద్ పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖకు, కుష్ఠు నివారణ అధికారులకు ఇతర శాఖల అధికారులు సహకరించాలని సూచించారు. జూలై 18 నుంచి ఆగస్టు 02 వ తేదీ వరకు జిల్లాలో చేపట్టనున్న వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను, కరపత్రా లను సోమవారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా కలెక్టర్ ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, డీఎం %ఇ% హెచ్వో పి. జగదీశ్వరరావు, జిల్లా కుష్ఠు నివారణ అధికారి పూర్ణేంద్ర, ఇతర జిల్లా స్థాయి అధికారు లు భాగస్వామ్యమయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుష్ఠు వ్యాధి నిర్మూలనకు అధికారులంతా సమష్టి కృషి చేయాలని, ప్రజ లందరిలో వ్యాధి లక్షణాలపై విరివిగా అవగాహ న కల్పించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచిం చారు. పాఠశాలలు, వసతి గృహాలు, కళాశాల లు, ఇతర ఇనిస్టిట్యూట్లలో ప్రత్యేక కార్యక్రమా లు చేపట్టి వ్యాధిగ్రస్తులను గుర్తించాలని, తదు పరి చర్యలకు ఉప క్రమించాలని చెప్పారు. జూలై 18 నుంచి ఆగస్టు 2 వ తేదీ వరకు నిర్వ హించే వ్యాధిగ్రస్తులను గుర్తించే ఈ కార్యక్రమం లో అందరూ భాగస్వామ్యం కావాలని, వైద్యా రోగ్య శాఖ, కుష్ఠు నివారణ విభాగానికి సహకా రం అందించాలని ఇతర విభాగాల అధికారుల ను ఆదేశించారు. వ్యాధిగ్రస్తుల పట్ల ఎవరూ వివక్ష చూపరాదని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గతంలో జిల్లాలో చేపట్టిన చర్యలు సత్ఫలితాలను ఇచ్చాయని వైద్యారోగ్య శాఖ అందించిన నివేదికను చూసి అభిప్రాయపడ్డారు. ఇప్పుడు కూడా అదేమాదరి లో సమష్టి కృషి చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించే ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి

**ఘనంగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు**

**ఆసుపత్రిలో రోగులకు రొట్టె, పాలు పండ్లు పంపిణీ -ఎమ్మెల్యే మత్స్య రాస విశ్వేశ్వర రాజు**





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 8**

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు పాడేరులో ఘనంగా నిర్వహించారు. పాడేరు శాసనసభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు, జిల్లా వైసిపి అధ్యక్షురాలు కే భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిపారు. పాడేరు ప్రధాన కూడలిలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానిక పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమం అనగా మొదట గుర్తుకు వచ్చేది దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి మాత్రమేనని, ఆయన ద్వారానే రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఆయన బాటలోనే తన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పయనించారని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో విద్య వైద్యం ఇతర మౌలిక సదుపాయాలకు విశేష కృషి చేశారని, పోడు భూములకు పట్టాలు, ఆరోగ్యశ్రీ, 108, ఫీజు రిమెంబర్ మెంట్, ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, అభయ హస్తం, పేదవాడికి ఇల్లు ఇలా అనేక కార్యక్రమాలు ఆయన చేపట్టారని ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు అన్నారు.అనంతరం అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పాడేరు ప్రాంతీయ జిల్లా ఆసుపత్రిలో ఎమ్మెల్యే రోగులకు రొట్టె,పాలు పంపిణీ చేశారు. రోగుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, పిఏసిఎస్ చైర్మన్ లకే రామ సత్యవతి, వైస్ ఎంపీపీ కుంతురు కనకాలమ్మ, ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సురేష్ కుమార్, ఎస్టీ సెల్ జోనల్ ఇంచార్జ్ కిముడు విశ్వ శ్రీను, జిల్లా పంచాయతీ రాజ్ అధ్యక్షుడు గప్పాడ చిట్టిబాబు జిల్లా సోషల్ మీడియా అల్లూరి జిల్లా కన్వీనర్ తడబారికి సురేష్ కుమార్, సర్పంచులు వనుగు బసవన్నదొర, వంతల రాంబాబు, కుర్రు బోయిన సన్నిబాబు,కొర్ర రామ్ నాయుడు.ఎంపీటీసీలు సన్యాసిరావు, లక్కే రామకృష్ణ పాత్రుడు,సల్ల చిట్టమ్మ, సీనియర్ నాయకులు శరభ సూర్యనారాయణ, పాంగి నాగరాజు, మినుముల కన్నపాత్రుడు, బి.రాజారావు, కూడా సుబ్రహ్మణ్యం, పాంగి సత్తిబాబు, మినుముల సత్యనారాయణ, డిపి రాంబాబు, కే సుశీల, బి మహేష్,బి.అబ్రహం,కె నాగేంద్ర,జనపరెడ్డి రమణ, పాంగి రాం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## హుకుంపేట మండల కేంద్రంలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు హుకుంపేట,పెన్ పవర్,జులై 8**

అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండల కేంద్రంలో మండల వైసీపీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు ఆధ్వర్యంలో ఘనంగా దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. వైఎస్సార్ అమర్ రహే.. జోహార్ వైయస్ఆర్ జోహార్ అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాజు బాబు, స్థానిక సర్పంచ్ సమిడే వెంకట పూర్ణిమ, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు పి.సింహాచలం, మండల జెసిఎస్ కన్వీనర్ కే రామకృష్ణ,ఎంపీటీసీ పి భీమ లింగేశ్వరరావు,సీనియర్ నాయకులు జి చిన్న సత్యం, కే. లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## "నల్లగొండ"లో వైయస్సార్ "జయంతి" వేడుకలు



**కొయ్యూరు పెన్ పవర్ జూలై 8**

మండలంలోని నల్లగొండలో సోమవారం చింతపల్లి ఏఎంసీ మాజీ చైర్మన్ జైతి రాజులమ్మ ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి, అటుపై కేక్ కట్ చేశారు. కార్యక్రమంలోమాజీ సర్పంచ్ బచ్చుల జగదీశ్వరి, ఏఎంసి డైరెక్టర్ కమలమ్మ, గృహ సారధి కొప్పు నాగమణి, బచ్చల చంద్రమ్మ, కే అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్లే నిజమైన సేవా కార్యకర్తలు

**నియామక పత్రాలు అందించిన ఎంపీపీ బడుగు రమేష్ బాబు**



**కొయ్యూరు పెన్ పవర్ జూలై 8 :**

అంగన్వాడి కేంద్రాల్లో పనిచేస్తున్న వర్కర్లు, హెల్పర్లు గ్రామాల్లో నిజమైన సేవా కార్యకర్తలని ఎంపీపీ బడుగు రమేష్ బాబు అభివర్ణించారు. మండలంలోని భీమవరం మినీ అంగన్వాడీ కేంద్రానికి సంబంధించి వర్కర్ పోస్టు, అలాగే బభ్రిపాలెం ఆర్ దొడ్డవరం అంగన్వాడి కేంద్రాలకు సంబంధించి హెల్పర్ పోస్టులకు గాను, ఎంపికైన వారికి సోమవారం సిడిపిఓ విజయకుమారి సమక్షంలో ఎంపీపీ బడుగు రమేష్ బాబు నియమక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎంపీపీ రమేష్ మాట్లాడుతూ... గ్రామాల్లో ప్రస్తుతం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు వివిధ సేవలు అందించడంలో వర్కర్లు హెల్పర్లు కృషి అన్నారు. ఒక్క అంగన్వాడీ కేంద్రాల ద్వారా సేవలోని గాక ఎన్నికల విధుల్లోనూ పల్స్ పోలియో చుక్కలు వేయడం వ్యాక్సినేషన్ చేయడంలోనూ తమ వంతు పాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు.కాగా నూతనంగా ఎంపికైన వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, సూపర్వైజర్లు కనక మహాలక్ష్మి,బాలామణి, సునీత పాల్గొన్నారు.

## జెడ్పీ క్యాంపు ఆఫీసు టీడిపి కూటమి ఆక్రమణ సరికాదు

**తాళాలు బద్దలు కొట్టి ఆక్రమించడం సమంజసం కాదు.**

**-జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర.**




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 08**

ఉమ్మడి విశాఖ జిల్లాపరిషత్ చైర్ పర్సన్ సుభద్రను సంప్రదించకుండానే ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల జెడ్పీ క్యాంపు ఆఫీసుని టీడిపి కూటమి అక్రమించడంపై ఆమే ఆగ్రహం వ్యక్తం చేశారు. జెడ్పీ కార్యాలయాన్ని ఆక్రమించడం తగదని, అటువంటి చర్యలు మానుకోవాలని స్థానిక టిడిపి,జనసేన,బిజెపి పార్టీల నాయకులకు హెచ్చరించారు. సోమవారం ఆమె విలేకరుల సమావేశంలో నిర్వహించి మాట్లాడుతూ అధికారుల అనుమతితోనే జిసిసి కార్యాలయం ఎదురుగా ఐటిడిఎ క్వార్టర్స్ భవనంలో జెడ్పి క్యాంపు కార్యాలయంగా గత మూడేళ్ళుగా వినియోగిస్తున్నామన్నారు. స్థానిక టిడిపి,జనసేన,బిజెపి నాయకులు తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా వారిష్టారాజ్యాంగా అక్రమంగా జెడ్పి క్యాంపు కార్యాలయానికి శనివారం చేరుకుని, తాళాలు బద్దలుగొట్టి ఆక్రమించడం ఎంతవరకు సమంజసమన్నారు. తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా అక్రమంగా ఎలా ఆక్రమిస్తారని కూటమి నేతలను ప్రశ్నించారు. అవసరమైతే తమకు సంప్రదించి చేయాలి తప్ప ఇలా దౌర్జన్యంగా ఆక్రమించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకుని అటువంటి చర్యలు మానుకోవాలని కూటమి నాయకులకు ఆమె హెచ్చరించారు. పాలనపై దృష్టి పెట్టాలని అక్రమాలపై కాదన్నారు. కూటమి నాయకులు చేసిన ఈ దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, మండల అధ్యక్షుడు పి. పద్మారావు వైసిపి నేతలు ఏ.జగబందు, జె.మూర్తిలతో పాటు సర్పంచులు గంగాధర్, నరసింగరావు, బాలరాజు, ఎంపీటీసీలు కమల, నబ్బో, శుభలక్ష్మి, నాయకులు సురేష్, సాదురం, రాంప్రసాద్, మణి,తిరుపతి తదితరుల పాల్గొన్నారు.

# ఎంజిఎన్ఆర్ఇజిఎస్ డబ్బులు వేతనదారులకు వచ్చేది ఎప్పుడు..?

## నెలలు గడుస్తున్న వేతనదారుల ఖాతాలో జమకాని డబ్బులు








స్టాఫ్ రిపోర్టర్:మాదిరి చంటిబాబు,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 8: అల్లూరి సీతారామరాజు జిల్లాలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులకు నెలలు గడుస్తున్న పనిచేసిన లబ్ధిదారులకు డబ్బులు జమ కాలేదు అని ఉపాధి హామీ పథకం లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నికల సమయంలో పనిచేసిన రెండో వారానికే డబ్బులు ఖాతాలో జమ అయ్యేవని,ఎన్నికల అనంతరం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా చేపట్టిన పనులకు నెల రోజులు పైన గడిచిన డబ్బులు జమ కాలేదని ఉపాధి హామీ పథకం పనులు చేసిన జాబ్ కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ పథకం ద్వారా చెరువుల పూడికతీత,భూమి చదును,కందకాలు తవటం, అలాగే హార్టికల్చర్ ద్వారా సిల్వర్ ఓక్ మొక్కలకు గోప్పులు, కంచెలు వంటి తదితర పనులు చేయటం జరిగింది.కొంతమంది లబ్ధిదారులు నాలుగు వారాలు పనిచేసినప్పటికీ ఇప్పటికింకా లబ్ధిదారుల ఖాతాలు డబ్బులు జమ కావట్లేదు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిరుపేదల జీవనోపాధి కొరకు, అలాగే వలసలు నివారించటం కొరకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించింది. కానీ గూడెం కొత్త వీధి మండలంలో పలు గ్రామాలలో కొన్ని రోజులుగా జాబ్ కార్డుదారులకు పనులు కల్పించలేదు.జీకే వీధితో పాటు పలు గ్రామాలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయి. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని, పనిచేసిన 15 రోజుల కల్లా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని మహాత్మా గాంధీ జాతి ఉపాధి హామీ పథకం లబ్ధిదారులు కోరుతున్నారు.

## స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని ఘనంగా జరుపుకున్నా కాంగ్రెస్ శ్రేణులు

### పేదల పక్షపాతి వైఎస్ఆర్ - మండల అధ్యక్షుడు వెంగడ నీలకంఠం





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 08**

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలిలో గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత వెంగడ నీలకంఠం మాట్లాడుతూ.. వైఎస్ రాజశేఖరరెడ్డి మన నుండి భౌతికంగా దూరమైనప్పటికి ప్రతి ఒక్క ఇంట్లో, ప్రజల గుండెల్లో సజీవంగా ఉన్నారన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి జీవితం ఆచరణనీయమని, తన ఆశయం నెరవేర్చు కోసం నిరంతరం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేస్తూ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా వైఎస్ నిలిచిపోయారని కొనియాడారు.;పేదల పక్షపాతిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేశారని, పీజురియంబర్స్ మెంట్, 108 సేవలు, రాజీవ్ గృహ కల్పన, ఉచిత విద్యుత్, ఉచిత విద్య, ఆరోగ్యశ్రీ, జలయజ్ఞం వంటి పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలుచేసి ప్రజల గుండెల్లో వైఎస్ చిరస్థాయిగా నిలిచిపోయరన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గడ్డంగి తుమ్మాద్, నాయకులు గిరి ప్రసాద్, మానవ్, అతిధి, వికాస్ రాజు, అర్జున్, సింహాచలం,గోపాల్ కృష్ణ, సహదేవు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీజీవీబి బీమా స్కీం లను సద్వినియోగపర్చుకోండి

### బాధితునికి రూ. రెండు లక్షల పి ఎం జె జె ఓ చెక్కు అందజేసిన బి ఎం




**కొయ్యూరు పెన్ పవర్ జూలై 8**

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ద్వారా అందిస్తున్న వివిధ బీమా పథకాలను బ్యాంకు వినియోగదారులు సద్వినియోగ పరుచుకోవాలని కొయ్యూరు ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ సతీష్ కుమార్ కోరారు. మండలంలోని మంప పంచాయితీ కించమని పాలెం గ్రామానికి చెందిన కంకిపాటి చంద్రశేఖర్ భార్య సరస్వతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో నామినీగా ఉన్న చంద్రశేఖర్ కు సోమవారం రూ రెండు లక్షల ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథక చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ... రూ 436 ల బీమా ప్రీమియం చెల్లిస్తే సాధారణ మరణానికి ప్రధానమంత్రి జీవనజ్యోతి యోజన పథకం కింద రూ రెండు లక్షలు బీమా అందజేయడం జరుగుతుందన్నారు. అలాగే ఏడాదికి కేవలం రూ 20 రూపాయలు చెల్లిస్తే ప్రధానమంత్రి సురక్ష యోజన పథకం క్రింద రూ రెండు లక్షల ప్రమాద బీమా చెల్లించడం జరుగుతుందని. ఈ స్కీం లను బ్యాంకు వినియోగదారులు సద్వినియోగ పరుచుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో క్యాషీర్ మురళీకృష్ణ, కొప్పన సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులోకి ఆర్థోపెడిక్ సేవలు

### *13వ తేదీన చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో ప్రారంభం కానున్న ఎముకల శస్త్ర చికిత్స విభాగం*



**చింతపల్లి పెన్ పవర్ న్యూస్ జులై 8**

చింతపల్లి ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆస్పత్రి సూపరిడెంట్ కే చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో ఎముకల శాస్త్ర చికిత్స విభాగం ఈ నెల 13వ తేదీ శనివారం నాడు ప్రారంభం కానుందని, ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు, జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి వి అభిషేక్ విచ్చేయుచున్నారని అన్నారు. ఆర్థోపెడిక్ విభాగం అందుబాటులోకి వస్తే చింతపల్లి, జికే వీధి మండలాల ప్రజలకు అత్యవసర పరిస్థితుల్లో లేదా ప్రమాదవశాత్తు ఎముకలు విరిగిన అలాగే కీళ్లు, ఎముకలకు సంబంధించిన శస్త్ర చికిత్సలకు నర్సీపట్నం, పాడేరు, కేజిహెచ్ ఆసుపత్రులకు వెళ్లే పరిస్థితి తప్పుతుందని అన్నారు.

## ఇంజనీరింగ్ పనులు వేగంగా పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూలై 8**


అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు, రంపచోడవరం, చింతూరు డివిజన్లలోని గిరిజన సంక్షేమ శాఖ,పంచాయతీ రాజ్,పిఐయు,రహదారులు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులు,వివిద శాఖలో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లతో పనుల పురోగతి,పెండింగ్ బిల్లులపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విద్యా మౌలిక సదుపాయాలు, సిసిడిపిలో చేపట్టిన పనులు, ఎస్.సి.ఏ,ఆర్టికల్ 275, ప్రాధాన మంత్రి జన్ మన్,ఎన్. ఆర్.హెచ్.ఎం,స్వాతంత్ర సమర యోధుల మ్యూజియం నిర్మాణాల ఎం.బుక్ రికార్డింగ్, బిల్స్ అప్లోడింగ్,పెండింగ్ బిల్లులపై ఆరాతీసారు. ఏకలవ్య మోడల్ స్కూల్సు, గోకులం షెడ్ల నిర్మాణాలపై సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. పంచారాజ్ ఇంజనీరింగ్ అధికారులతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేస్తున్న రహదారుల నిర్మాణాలపై సమీక్షించారు. నిర్మాణపు పనులలో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని ఆదేశించారు. బిల్లులు సిద్ధం చేయడంలో ఎక్కడా జాప్యం చేయకూడదని చెప్పారు.చింతూరు డివిజన్ పరిధిలోని తుఫాను ప్రభావిత ప్రాంతాలలో రోడ్లు నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని అన్నారు.పనులు సొంతం చేసుకుని చేపట్టకపోతే కాంట్రాక్టర్ ను మార్చి వేరొకరికి పనులు అప్పగిస్తామన్నారు.పెండింగ్ బిల్లు చెల్లింపుకు ప్రతిపాదనలు కాంట్రాక్టర్లకు చెల్లించవలసిన పెండింగ్ బిల్లుల వివరాలను ప్రభుత్వం అడిగిందన్నారు. పెండింగ్ బిల్లులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోందన్నారు.బిల్లులు చెల్లింపులకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తున్నామని చెప్పారు. కాంట్రాక్టర్లకు అప్పగించిన పనులు నిర్దిష్టమైన సమయానికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కాంట్రాక్టర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఎప్పటిలోగా పనులు పూర్తి చేస్తారని కాంట్రాక్టర్లను ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. రహదారులు,ప్రాధాన్యత భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి అప్పగించాలని పేర్కొన్నారు.రూడకోట బర్త్ వెయిటింగ్ హాలు అసంపూర్తిగా ఉందని నిర్మాణం పూర్తి చేయడానికి నిధులు విడుదల చేయాలని పాడేరు ఐటిడిఏ పిఓకు సూచించారు.ఈ సమావేశంలో పాడేరు ఐటిడిఏ పిఓ వి.అభిషేక్,రంపచోడవరం పిఓ సూరజ్ గనోరే (పర్చువల్) గాను, గిరిజన సంక్షేమ శాఖ పాడేరు ఇ.ఇ.డి.వి.ఆర్.ఎం. రాజు, అరకు ఇఇ కె. వేణుగోపాల్,చింతూరు ఇ ఇ మురళి, పంచాయతీ రాజ్ ఇ ఇ టి.కొండయ్య పడాల్,పిఐయు ఇ ఇ శ్రీనివాసరావు, మూడు డివిజన్ల ఇంజనీరింగ్ అధికారులు, పలువురు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు చర్యలు చేపట్టాలి

### ఏడి జి అప్పలనాయుడు








**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 8**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఏడి జి. అప్పలనాయుడు కోరారు. గూడెం కొత్తవీధి మండలంలోని 178 పాఠశాలల ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడి జి. అప్పలనాయుడు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా తమ పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం ఫోటో క్యాప్చర్ మరియు ఆయా అటెండెన్స్ అండ్ టీచర్ అటెండెన్స్ ప్రతిరోజు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని పాఠశాల విద్యార్థుల మానసిక పరిస్థితులు వారి స్థితిగతులు పై నిరంతరం ప్రధానోపాధ్యాయులు చూడాల్సిన బాధ్యత వారికి ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గూడెం కొత్తవీధి ఎంఈఓ-1 సత్యనారాయణ, ఎంఈఓ -2 రమణ, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టులో ఘనంగా వైఎస్ఆర్ 75వ జయంతి వేడుక

### వైఎస్ఆర్ విగ్రహాన్ని పూలమాల వేసి ఘన నివాళులర్పించిన జెడ్పీ చైర్ పర్సన్, వైసిపి శ్రేణులు

### ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైఎస్ఆర్ -ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 08.**

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో దివంగత మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 జయంతిని జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర, వైసీపీ శ్రేణులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలిలో గల వైఎస్ ఆర్ విగ్రహాన్ని పూలమాల వేసి నివాళు లర్పించారు. వైసీపీ మండల అధ్యక్షులు పాంగి పద్మారావు అధ్యక్షతన జరిగిన ఈ వైఎస్ఆర్ జయంతి వేడుకలో ఉమ్మడి విశాఖ జిల్లాపరిషత్ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదల పక్షపాతియనీ, పేద ప్రజల గుండెల్లో చెరగని జ్ఞాపకంగా మిగిలిపోయరన్నారు. జనహృదయ నేతగా, అభివృధి, సంక్షేమ ప్రదాతగా నిలిచిన అపార భగీరథుడనీ, ప్రజా మన్ననాలు పొందిన మనసున్న మహారాజు దివంగత మహానేత అని ఆమె కొనియాడారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రతి పేదవాడికి2 రూపాయలకే కీల్లో బియ్యం, ఫీజు రీయింబర్స్ మెంట్, ట్రిపుల్ ఐటి, పెన్షన్ల పెంపు,108 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం, ఇందిరమ్మ గృహాలు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలు చేశారన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి అడుగు జాడలో తండ్రికీ తగ్గ తనయుడిగా వైఎస్ జగన్ నడుస్తూ ఆంద్ర ప్రదేశ్ లో రాజన్న రాజ్యం తీసుకొచ్చరన్నారు. అనంతరం ముంచంగిపుట్టు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంగడ రమేష్, సర్పంచ్లు బాబురావు, నీలకంఠం, గంగాధర్, నర్సింగ్, నోబిన, రత్న, ముత్తమ్మ ,ఎంపీటీసీలు పాంగి మల్లికార్జున, నబ్బో, కమల, సుబ్బలక్ష్మి వైసీపీ నేతలు జల్లిపల్లి మూర్తి, అరబీరు జగబందు, జి.రామమూర్తి, తిరుపతి, సురేష్, సోషల్ మీడియా కన్వీనర్లు పులిరాజు, దాసు,నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పి.హరిప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన డాక్టర్ వంపూరి గంగులయ్య



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జులై 8**

ఇటీవల శాసనమండలి సభ్యునిగా జనసేన పార్టీ తరఫున ఏకగ్రీవంగా ఎన్నికైన పి.హరిప్రసాదును అరకు పార్లమెంట్ జనసేన పార్టీ అధ్యక్షుడు,పాడేరు ఇంచార్జ్ డాక్టర్ వంపురి గంగులయ్య మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, దుస్సాలువ కప్పి సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, పార్టీ భావజాలం ప్రజలలో విస్తృత స్థాయిలో చేరటానికి మీరు చేసిన కృషి అభినందనీయమని,ఇప్పుడు మీకు శాసనమండలి సభ్యునిగా చట్టసభల్లో అడుగుపెట్టే అవకాశాలు రావటం సంతోషించదగ్గ విషయమని మీ వంతుగా మీ గళం ప్రజల కొరకు,జనసేనాని సిద్ధాంతాల రాజకీయాలపై మీదైన భాని వినిపించాలని అన్నారు. గిరిజన ప్రజల ఇలవేల్పు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఉంటూ ప్రజా సేవ చేయాలని పి.హరిప్రసాద్ను పాడేరు జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరి గంగులయ్య అభినందనలు తెలుపుతూ సూచించారు.

## మిత్రపక్షాల సమన్వయంతో గ్రామపంచాయతీని అభివృద్ధి చేద్దాం -పంచాయతీ సర్పంచ్ సుభద్ర

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 8**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని గూడెం గ్రామపంచాయతీలో సోమవారం సర్పంచ్ కొర్ర సుభద్ర ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు గ్రామ సభ నిర్వహించారు.ఈ సమావేశానికి మిత్రపక్షాల సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.అలాగే ఈ సందర్భంగా సర్పంచ్ కొర్ర సుభద్ర మాట్లాడుతూ మిత్రపక్షాల సభ్యుల సహకారంతో గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేద్దామని అలాగే ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా చర్యలు చేపడుదామని ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం లబ్ధిదారునికి చేరే విధంగా ప్రతి ఒక్కరు కలిసి పాటుపడదామని అన్నారు. ఈ కార్యక్రమంలో




గూడెం కొత్త వీధి టిడిపి మండల అధ్యక్షుడు ముక్కలి రమేష్ మాట్లాడుతూ గ్రామసభ అన్ని గ్రామాల ప్రజలను సభకు రప్పించి సమస్యలు తెలుసుకునే విధంగా అధికారులు ఏర్పాటు చేయాలని కోరారు.అలాగే కచ్చితంగా అధికారులు ప్రోటోకాల్ ను ఫాలో అవ్వాలని పంచాయతీలో జరిగే అన్ని కార్యక్రమాలు మిత్రపక్షాలకు తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పంచాయతీలో చేపట్టే కార్యక్రమాలను గ్రామ సభలో వివరించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టే కార్యక్రమాలను గ్రామ సభకు వచ్చిన నాయకులకు ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో గూడెం కొత్త వీధి మాజీ జడ్పిటిసి నలిని కృష్ణ, ఉపసర్పంచ్ రాంబాబు వివిధ శాఖల అధికారులు సిబ్బంది గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# గోపాలపట్నం కళాసేవ పీఠం స్వార్థం లేనిది..

### పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు







**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 8**

మానవ జీవితంలో ఉత్తమ ప్రమాణాలతో కూడుకున్న 64 కళలు, ఆ కళలను జీవం పోసేది మానవుడే, అందులో కళలను పోషించే వారే మహానుభావులు, అలాంటి ఉత్తమ మహానుభావుల్ని సన్మాన సత్కరించడమే గోపాలపట్నం కళాసేవ పీఠం స్వార్థం లేని సోపానమని, ఈమహత్తరమైన కార్యరూపానికి శ్రీకారం చుట్టింది. గోపాలపట్నం కళాసేవ పీఠం మహా శిల్పి, శిల్పాచార్యులు వల్లూరి చిట్టిబాబుకి 2024 సంవత్సరపు కళాసేవ పీఠం పురస్కారంతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ కళాసేవ పీఠం 8 వసంతాలు పూర్తి చేసుకున్న తరుణంలో ప్రతి ఏడాది ప్రతిభ ఉన్న కళాకారులను ఎంపిక చేసి, అవార్డులు ప్రధానం చేయడం అభినందనీయం, ఈ సంస్థ ఉత్తమ కార్యచరణలో ముందడుగు వేయడం, మన గోపాలపట్నానికి గర్వకారణమన్నారు. ఇలాంటి సంస్థలో మేము మమేకం అవడం ఆనందదాయని, ఈ సంస్థను అద్భుతంగా ముందుకు తీసుకెళుతున్న వ్యవస్థాపక అధ్యక్షుడు నందవరపు సోములకి ప్రత్యేక అభివందనములు తెలిపారు. అనంతరం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు మాట్లాడుతూ గోపాలపట్నం కళాసేవ పీఠం ప్రతిభ ఉన్న కళాకారులని గౌరవించటం, ప్రధాన లక్ష్యమన్నారు. కళాకారులు ఎందరినో రంజింప చేస్తారని, అలాంటి వారిని ముఖ్యంగా మన ప్రాంతంలో ఉన్న కళాకారులను గౌరవించి, సత్కరించడం మన బాధ్యతగా భావించాలన్నారు. ఇలాంటి సత్కారాలే ముందుకు వెళ్లడానికి ధైర్యాన్నిస్తుందని, అదే గోపాలపట్నం కళాసేవ పీఠం ప్రధాన ధ్యేయం, ఇందులో మా సంఘ సభ్యులు అందరూ కూడా వారి యొక్క పూర్తి సహకారంతో ఎనిమిది వసంతాలు పూర్తి చేయడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. గౌరవ అధ్యక్షులు కంపర అప్పారావు మాట్లాడుతూ గోపాలపట్నం కళాసేవ పీఠం అరుణోదయం లాంటిదని, ప్రతి కిరణము, స్వచ్ఛమైనది. ప్రతి కార్యక్రమం అద్భుతమైనదన్నారు. అధ్యక్షులు గోరకల రామదాసు మాట్లాడుతూ గోపాలపట్నం కళాసేవ పీఠం యజ్ఞం లాంటిది, ఎందరో రసజ్ఞులకు శక్తినిస్తుంది అన్నారు. మాజీ అధ్యక్షులు చందు సుబ్బారావు మాట్లాడుతూ మా యొక్క సంస్థపై అందరి ఆధార అభిమానాలు ఉన్నాయి అందుకే మేము ఈ సంస్థను ముందుకు తీసుకు వెళ్తున్నామన్నారు. ఇలాంటి సంస్థలో సేవ చేయడం మా అదృష్టం అన్నారు, ప్రధాన కార్యదర్శి డి.సింహాచలం నాయుడు మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో నాకు సంస్థ వారు బాధ్యతతో కూడిన పదవి ఇచ్చి నన్ను ప్రోత్సహించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలతో ఈ కళాసేవ పీఠం పురోభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం 2024 కళాసేవ పీఠం పురస్కారంను 92వార్డు పద్మనాభ నగర్ గ్రామంలో గత 45 సంవత్సరాలగా నివాసం ఉంటున్న వల్లూరి చిట్టిబాబుకి ఎంపిక చేయడం జరిగింది. ఆయన రైల్వేలో పనిచేసి రిటైర్డ్ అయ్యారు. ఆయన వయసు 86 సంవత్సరాలు ఆయన గత 70 సంవత్సరాలగా చెక్కలతో, సిమ్మెంటుతో, మట్టితో, రాతితో అనేక బొమ్మలు, శిల్పాలు తయారు చేయడంలో దిట్ట. ఆయన వద్ద అనేక మంది శిష్యరికం చేశారు. ఆయన ఆధ్వర్యంలో పలు ప్రాంతంలో ఆలయాలు నిర్మించి, ఆలయాలపై విగ్రహాలు, ఆలయాల్లోపల విగ్రహాలు తయారు చేసేవారు. అలాగే రైల్వే డిపార్ట్మెంట్ వాళ్ళు ఎగ్జిబిషన్లో అనేక బొమ్మలు తయారుచేసి, అందరిచే శభాష్ అనిపించుకుని, పలుమార్లు పురస్కారాలు పొందారు. అనేక సత్కారాలు పొందిన గొప్ప వ్యక్తి. అలాంటి వ్యక్తికి ఈరోజు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గణబాబు చేతుల మీదుగా ఆయనకు పురస్కారాన్ని అందిస్తూ.. ఘనంగా సత్కరించడం జరిగింది. అలాగే కళాపోషకులైన వై రమణారావుకి కూడా గణబాబు చేతుల మీదుగా అవార్డు ఇస్తూ సత్కరించడం జరిగింది. ఆయన కూడా రిటైర్డ్ లేవెల్ డాక్ యార్డ్ ఎంప్లాయ్ కావడం విశేషం. ఆయన గత 40 ఏళ్లుగా అనేక నాటకాలు, పలు నాటికలు లో నటించి ఎన్నో పురస్కారాలు, సన్మానాలు పొందిన వ్యక్తి ఆయన కూడా గణబాబు చేతుల మీదుగా సత్కరించడం జరిగింది. ప్రముఖ డప్పు కళాకారుడు, దళిత నాయకుడు గంపల అప్పారావును కూడా ఈ సందర్భంగా పురస్కారంతో సత్కరించి సన్మానించడం జరిగింది. వీరితోపాటు బాల కళాకారులు పోతుల అరుణ్ దేవ్( సినిమా, టీవీ బాల నటుడు), ఎర్ని ఈక్షిత (కూచిపూడి నృత్యం) ,కంపర లాస్య( భరతనాట్యం ) వీరికి పురస్కారాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నమెంట్ ఐటిఐ రిటైర్డ్ ప్రిన్సిపాల్ జాకబ్ రాజ్, మాజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం ఎన్ వి శ్రీనివాస్, కె వెంకట్, అల్లు నారాయణరావు, ధన్పాల్ గజేంద్ర, మాజీ గౌరవ అధ్యక్షులు తాండ్రంగి రామారావు, మాజీ ఉపాధ్యక్షులు కొంతం నూక రాజేశ్వరరావు రామచంద్ర రావు, మిద్దె అప్పారావు ,మాజీ గౌరవ అధ్యక్షులు కంపర కనకరాజు మొదలగు వారు ప్రసంగించారు, బి రమణ, గ్రంథాలయ అధికారి నరసింహా , గులిమి అప్పారావు, సిహెచ్ దుర్గా మల్లేశ్వర ప్రసాద్, విశ్వేశ్వరరావు, ఎర్రి నాయుడు, కంపర శంకర్రావు. మొదలగు కమిటీ సభ్యులు తోపాటు కళా సేవ పీఠం సభ్యులు, కళాభిమానులు మొదలగు వారు పాల్గొన్నారు.ం

## పెదముసిడి వాడ జనసేన పార్టీ నాయకుడు కేఎన్ఆర్ వితరణ

### విజయరాంపురం కోలాటం బృందానికి సౌండ్ బాక్స్ అందజేత



**పరవాడ (పెన్ పవర్) జూలై 8**

పెద ముసిడివాడ జనసేన పార్టీ నాయకులు కరణం నర్సింగరావు (కేఎన్ఆర్) విజయరాంపురం కోలాట బృందానికి తన సొంత నిధులు వెచ్చించి సౌండ్ బాక్స్ సమకూర్చారు. దీనిలో భాగంగా సోమవారం మహిళా కోలాటం బృందానికి సౌండ్ బాక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు , కోలాటం బృందం సభ్యులు పాల్గొన్నారు.

## సజావుగా ముగిసిన గ్రామసభ





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 8**

గూడెం కొత్తవీధి మండలం రింతాడలో సోమవారం సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి అధ్యక్షతన జరిగిన గ్రామసభ సజావుగా ముగిసింది.గ్రామసభలో పంచాయితీ కార్యదర్శి అరుణ్ కుమార్ అజెండాను ప్రవేశపెట్టారు.సభలో అభివృద్ధి పనుల గురించి అధికారులతో చర్చించారు.వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించేలా గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు.గ్రామసభలో పలువురు ప్రతిపాదించిన త్రాగునీటి సమస్య,రహదారి సౌకర్యంలేని గ్రామ సమస్యలు, పాఠశాల సమస్యలు,పారిశుద్ధ్య వంటి పలు సమస్యలకు కృషి చేస్తామన్నారు.ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగ అనుబంధ పనులు కల్పించాలని,పంచాయితీ ఆస్తులు,గ్రామకంఠ భూములు ఆక్రమణకు గురికాకుండ సంరక్షించాలని ఉప సర్పంచ్ సోమేష్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సూర్య ప్రకాష్,సోమేశ్వరరావు,వార్డు సభ్యులు జోగిపడాల్,చిన్నారావు,లోవకుమారి,లలిత,చిన్నబ్బాయి, విఆర్వో కుమారి,సచివాలయం 1,2 సిబ్బంది,ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది,ఎన్డీఏ కూటమి నేతలు శరభన్న దొర,పాండురాజు,బాలరాజు, రంగారావు, సంజీవ్ రావు, రామారావు,సత్యనారాయణ,సింహాచలం,శ్రీరాములు, చిన్నయ్య పడాల్,కార్యకర్తలు,వైసిపి నేత వెంకటరావు, వివిధ గ్రామస్తులు,మహిళలు, యువతా,తదితరులు పాల్గొన్నారు.

## జన హృదయ నేత.. సంక్షేమ ప్రదాత..

# జయంతి వేడుకలు





**సంతబొమ్మాళి, పెన్ పవర్,జూలై 8**

తెలుగు నేలపై సంక్షేమ పునాదులు నిర్మించి ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయిన జనహృదయనేత, సంక్షేమ ప్రదాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా టెక్కలిలో డా.వై.యస్. రాజశేఖర్ రెడ్డి కాంశ్య విగ్రహానికి ఎమ్మెల్సీ మరియు టెక్కలి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ. శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా వై యస్ ఆర్ సిపి మహిళా అధ్యక్షురాలు శ్రీమతి చింతాడ మంజు,టెక్కలి నియోజకవర్గం లోని ఎంపీపీ సభ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, పిఎ సిఎస్ అధ్యక్షులు, జేసీయస్ కన్వీనర్లు, వైస్ ఎంపీపీ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ హోదాలలో గల సీనియర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అదేవిధంగా సంతబొమ్మాలి మండలంలో పలు గ్రామాలలో వైయస్ ఆర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నౌపడా గ్రామంలో సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ 1 లోపంటి రాములు, నీలాపు లింగరాజు, పరపటి భార్గవ్, వినోద్, అప్పలకొండ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా కండక్టర్ నిజాయితీ

**టెక్కలి, పెన్ పవర్, జూలై: 8**

పది రూపాయలు దొరికితే మడతపెట్టేసి మూడోకంటికి తెలియకుండా జేబులో పెట్టుకున్న ఈ రోజుల్లో ఇంకా నిజాయితీ బ్రతికే ఉందని నిరూపించింది ఓ మహిళ కండక్టర్...రెండు లక్షల రూపాయల విలువైన రెండు తులాల బంగారం గొలుసుని పోగొట్టుకున్న మహిళకి అందజేసి తన నిజాయితీని చాటుకున్నారు.వివరాల్లోకి వెళ్తే సోమవారం టెక్కలి – పాతపట్నం రూట్లో ఏపి29 జెడ్ 0010 నంబర్ గల బస్ లో రీసు విజయకుమారి కండక్టర్ గా ఉద్యోగ భాధ్యతలు నిర్వహిస్తున్నప్పుడు, సాయంకాలం 03.00 గంటల ట్రిప్ లో పాతపట్నం వెళ్లుచున్నప్పుడు తెంబూరు దాటాక ప్రయాణికులకు టికెట్స్ ఇస్తున్నప్పుడు బస్ లో బంగారం గొలుసు దొరికింది.అదే బస్ లో టెక్కలి నుండి తెంబూరు వరకు ప్రయాణం చేసిన పొట్నూరు రాణి ఇంటికి వెళ్లి తన మెడలో గల గొలుసు లేకపోయే సరికి ద్విచక్ర వాహనంపై పాతపట్నం వెళ్లి కంగారుగా బస్ లో పోగొట్టు కున్న గొలుసుని వెతుకు చుండగా,కండక్టర్ విజయకుమారి పూర్తి వివరాలు వాకబు చేసి,ఆధారాలు తీసుకొని తనకి దొరికిన రెండు తులాల గొలుసుని అందజేసింది.బస్సు లో ఉన్న ప్రయాణికులు కండక్టర్ నిజాయితీని మెచ్చుకొని అభినందించారు.



## విశాఖ రైల్వే జోన్ పనులు వెంటనే ప్రారంభించా లని సి.పి.ఎం డిమాండ్

**విశాఖ సిటీ, పెన్ పవర్, జులై 08**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ రైల్వే జోన్ ప్రస్తావనే ఇటీ వల లేకపోవడం విచారకరం. గత ఐదు సంవ త్సరాల నుండి విశాఖకు రైల్వే జోన్ కేటాయిం చామని కేంద్రప్రభుత్వం పదే పదే ప్రకటనలు చేసింది. కాని పనులు మాత్రం అంగుళం కూడా ప్రారంభం కాలేదు. ఓఎస్డిని నియమించారు. కాని అసలు రైల్వే జోన్ పనులు చేయించే జనరల్ మేనేజర్ని నేటికీ నియమించలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయిం చలేదని బిజెపి నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం ఆరిలోవ వద్ద స్థలం కేటాయించామని వైఎస్ఆర్ నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించా రు. కొత్తప్రభుత్వాలు ఏర్పడిన తరువాత ఎందు కు నోరు మెదపడం లేదు? విశాఖ రైల్వే జోన్ మొదటి డిపిఆర్లోని విశాఖ రైల్వే స్టేషన్ చు ట్టూ రైల్వే జోన్కు కావాల్సిన సుమారు 25 ఎకరాల భూములున్నాయని స్పష్టం చేసారు. విశాఖనగరం నడిబొడ్డున ఉన్న రైల్వే స్థలాలను అమ్ముకోవాలనే దురుద్దేశంతోనే బి.జె.పి నాయ కులు ఆరిలోవలోనే రైల్వే జోన్ పెట్టాలని వాదన చేస్తున్నారు. బిజెపి నాయకుల ఈ వాదనను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీవెళ్ళి ప్రధానమంత్రిని కలిసినప్పుడు చర్చించిన రాష్ట్ర సమస్యల్లో విశాఖ స్టీల్ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ లకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రశ్నిస్తున్నాం. దేశంలో రైల్వే జోన్లు ఉన్నచోటే రైల్వే డివిజన్ కార్యాలయాలు కూడా ఉన్నాయి. కాని రైల్వే మంత్రిత్వశాఖ విశాఖ రైల్వే డివిజన్ను విజయ వాడకు తరలించే ప్రతిపాదనను సి.పి.ఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. డివిజన్ పరిధిలో ఉండవలసిన ఎలక్ట్రికల్, డీజిల్, కోచ్ కాంప్లెక్స్ల న్నీ విశాఖలోనే ఉన్నాయి. ఉన్నతాధికారుల డివిజన్ కార్యాలయాన్ని తరలించడం ద్వారా వారు విజయవాడ నుండి తరుచుగా రావాల్సి న పరిస్థితి ఏర్పడుతుంది. విశాఖ రైల్వే డివిజన్ ను విశాఖలోనే ఉంచాలని సి.పి.ఎం డిమాండ్ చేస్తున్నది. విశాఖలో



పనిచేస్తున్న సుమారు ఐదువేల మంది పైగా రైల్వే అధికారులు, కార్మి కులను కావాలని రైల్వేశాఖ ఇబ్బందులకు గురిచేయ వద్దని కోరుతున్నాము.విశాఖ కేంద్రం రోడ్డు, రైల్వే, విమాన కూడలిగా ఉంది. అందువ లనే సముద్రతీరాన ఉన్న విశాఖపట్నం రాష్ట్రం లో అన్ని నగరాల కంటే వేగంగా అభివృద్ధి చెందుతున్నది. రైల్వే కూడలిగా ఉన్నా జోన్ కార్యాలయం లేనందున విశాఖలోని ప్రధాన పరిశ్రమలైన విశాఖ స్టీల్, విశాఖపోర్టు, బెల్ లాంటి పరిశ్రమలకు ఇబ్బందులు కలుగుతు న్నాయి. విశాఖ స్టీల్ప్లాంట్కు ప్రతిరోజూ రావా ల్సిన కనీసం 8 రేక్లు బదులు కేవలం ఇటీవల రెండు రేక్లు మాత్రమే వస్తున్నాయి. రైల్వేలో నిర్ణయాలు చేసే అధికారం జోనల్ అధికారులకే ఉంది. అందువల్ల విశాఖలోని పరిశ్రమలన్నీ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. తక్షణమే రైల్వే జోన్ పనులు ప్రారంభించాలని కేంద్ర ప్రభు త్వ రైల్వేశాఖను సి.పి.ఎం డిమాండ్ చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై రైల్వేజోన్ పనులు ప్రారంభించడానికి కేంద్రప్రభుత్వాన్ని వత్తిడిచేయాలని కోరుతున్నాం.

# సమస్యల పరిష్కార వేదికకు 268 వినతులు


### జిల్లా అధికారులు అర్జీదారుల తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలి

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీ.జీ.ఆర్. ఎస్) కు 268 వినతులు







| PGRS- MONDAY GRIEVANCES STATUS REPORT AS ON Dt:08.07.2024 | |
|---|---|
| PGRS - Registered petitions(Department wise) | |
| REVENUE | 88 |
| GVMC | 91 |
| POLICE | 20 |
| OTHERS DEPARTMENTS | 69 |
| TOTAL PETITIONS | 268 |

**విశాఖ సిటి, పెన్ పవర్,జూలై 08**

ఆయా విభాగాల జిల్లాస్థాయి అధికారులు తప్పకుండా అర్జీదారులతో మాట్లాడాలని, సమస్య పూర్వా పరాలు తెలుసుకొని సరైన పరిష్కారం చూపా లని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సంబంధిత విభాగాల పరిధిలో నమోదైన ఫిర్యాదులను పూర్తిగా పరిశీలించి అందులో ఐదు విభిన్నమైన అంశాలపై ఐదు గురి అర్జీదారులకు ఫోన్ చేసి మాట్లాడా లని, వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచిం చారు. ఒక జిల్లాస్థాయి అధికారి అర్జీదారుతో మాట్లాడితే వారిలో తెలియని ధైర్యం కలుగు తుందని, మనపై నమ్మకం ఏర్పడుతుందని అన్నారు. నిర్ణీత కాలంలో అర్జీదారు సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపి వారిలో ఆత్మవి శ్వాసం నింపాల్సిన నైతిక బాధ్యత కూడా మ నందరిపైనా ఉందని వినతుల స్వీకరణ కార్య క్రమంలో భాగంగా కలెక్టర్ పేర్కొన్నారు.కలెక్టరేట్ మీటింగ్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హాజరై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యను బట్టి ఆయా శాఖలకు సిఫార్సు చేశారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులను పిలిచి అర్జీని అందజేసి పరిశీ లించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో అధికారులను ఉద్దేశించి పలు అంశాల పై మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఏడీసీ వర్మ, ఏసీపీ టీఎస్ఆర్కే ప్రసాద్ ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన వినతులు స్వీక రించారు. అన్ని విభాగాల జిల్లాస్థాయి అధికారు లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. సమస్యల పరిష్కార వేదికకు 268 వినతులు సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదికకు ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 268 వినతులు అందాయి. వాటిలో రెవె న్యూ శాఖకు చెందినవి 88 ఉండగా, జీ.వీ.ఎం. సీకి చెందినవి 91 ఉన్నాయి. అలాగే పోలీసు శాఖకు సంబంధించి 20 వినతులు రాగా, ఇతర విభాగాలకు సంబంధించి 69 వచ్చాయి. అని తెలియజేసారు.

## పలుచోట్ల పేదలకు చీరలు పంపిణీ

### వై.యస్.ఆర్ జయంతి వేడుకలు

### దక్షిణంలో పలు సేవా కార్యక్రమాలు

### నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే దక్షిణ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి





**విశాఖ సిటీ,పెన్ పవర్, జులై 08**

దివంగత ముఖ్యమంత్రి, మహానేత వైఎస్. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు విశాఖ దక్షిణ నియోజ కవర్గంలో ఘనంగా జరిగాయి. ముందుగా 29వ వార్డు జగదాంబ జంక్షన్ వద్ద పీతలవాసు, బాపు ఆనంద్ ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర వైసీపీ అధికారి ప్రతినిధి కొండ రాజీవ్ తో కలిసి పూలమాలలు వేసి ఘన నివా ళులర్పించారు. అనంతరం పేదలకు చీరల పంపిణీ చేశారు. 30వ వార్డులో తాడి వీధి కార్పొరేటర్ కొండమ్మ, సత్యనారాయణ, 39వ వార్డులో లక్ష్మీ టాకీస్, వైసీపీ సీనియర్ నాయ కులు కొల్లి సింహాచలం, 35 వ వార్డు వైసిపి సీనియర్ నాయకులు అలుపున కనక రెడ్డి, 34వ వార్డు కార్పొరేటర్ తోట పద్మావతి ఆధ్వ ర్యంలో జరిగిన వైయస్సార్ జయంతి వేడుకల కు వాసుపల్లి హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కటింగ్ చేసి వైసీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలంద రికీ సంక్షేమ పథకాల ను అందించిన మహనీ యుడు వైఎస్సార్ అని అన్నారు.గడచిన ఐదేళ్ల పాలనలో మాజీ ము ఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి రాజన్న ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లారని అన్నారు. రాజకీయంలో గెలుపోటములు సహ జమై అయినప్పటికీ ప్రజలకే తెలియని ఓటమి నీ ఎదురు చూసామ న్నారు. వై.య.స్సార్ జయంతి తో మళ్లీ ప్రజల ముందుకు రావడం జరిగిందని, పేదల పక్షాన నిలబడే వైసిపి పార్టీ ప్రజల పక్షాన ఇకపై పోరాడుతుందని వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో దక్షిణ వైసీపీ శ్రేణులు మూగి శ్రీనివాస్ ముజీబ్ ఖాన్,సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

# ఘనంగా వైయస్సార్ జయంతి

## మహోన్నత నాయకుడు వై.యస్.రాజశేఖర్ రెడ్డి

## రాజ్యసభ సభ్యులు వై.వి సుబ్బారెడ్డి, మాజీ మంత్రి అమర్నాథ్ తదితరులు





**విశాఖ సిటీ, పెన్ పవర్ జూలై 8**

వైయస్ రాజశేఖర్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను ఆరంభించి, ప్రజలకు మేలు చేసి వారి హృద యాల్లో చిరస్థాయిగా నిలిచారని రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని పురస్కరిం చుకుని స్థానిక బీచ్ రోడ్ లో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సోమవారం వై.వి.సుబ్బారెడ్డి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు, నగర మేయర్ హరి వెంకట కుమారి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి దేశంలోని ఏ ముఖ్యమంత్రి ఆలోచించ విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి వాటికి సరికొత్త నిర్వచనం చూపించారని అన్నారు. రాజశేఖర్ రెడ్డి భౌతికంగా దూరమై నా, ఎప్పటికీ ఆయనను ప్రజలు తమ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారని అన్నారు. నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించి లక్షలాది కుటుంబాలను ఆయన ఆదుకున్నా రని సుబ్బారెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి కూడా తన తండ్రి ప్రవేశపెట్టిన పథకాలను యధావిధిగా కొనసాగించాలని, తన పాలనలో పేదవాడు సుఖంగా జీవించాలన్న కాంక్షతో జగన్మోహన్ రెడ్డి అడుగులు ముందుకు వేశారని చెప్పారు.రాష్ట్రంలో కొత్తగా అధికారం లోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తోందని, వైసిపి కార్యకర్తలు నాయకు లు ఆస్తుల ధ్వంసానికి పాల్పడుతున్నారని సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పలుచోట్ల రాజశేఖర్ రెడ్డి విగ్రహాలను తగలబె డుతున్నారని ఇది పూర్తిగా అప్రజాస్వామిక చర్యని ఆయన అన్నారు. గుంటూరు జిల్లా వేమూరులో రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కూటమి నాయకులు తొలగిస్తే, వైసిపి కార్యకర్తలు, నాయకులు కేవలం 24 గంటల్లో ఆ విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించారని, వీరి స్ఫూర్తితో రాష్ట్రంలోని వైసీపీ కార్యకర్తలు, కూటమి నేతలకు ఎదురు నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు.మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారని, పలుచోట్ల సేవా కార్యక్రమాలు కూడా చేపట్టారని చెప్పారు. రాజశేఖర్ రెడ్డి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమా లతో, ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని చెప్పారు. రైతులను ఎంతగానో ప్రేమించిన రాజశేఖర్ రెడ్డి జయంతి రోజును రైతు దినోత్సవంగా రాష్ట్రంలో జరుపు కోవడం గొప్ప విషయం అని అన్నారు. జగన్మో హన్ రెడ్డి గడిచిన ఐదేళ్లలో ఈ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగించారని ఆయన చెప్పారు.గడిచిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తామని, వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తూ ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ప్రజల పక్షాన నిలబడి పోరాడుతా మని అమర్నాథ్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని వచ్చే ఎన్నికల్లో మళ్ళీ వైసీపీ అధికారంలోకి వస్తుందని ఆయన చెప్పారు. పార్టీ శ్రేణులు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన స్ఫూర్తితో పని చేయాలని అమర్నాథ్ పిలుపు నిచ్చారు.రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి అణగా రిన వర్గాల అభ్యుదయానికి కృషి చేశారని అన్నారు. విద్య, ఆరోగ్య ప్రదాతగా రాజశేఖర్ రెడ్డి ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. వై ఎస్ రాజశేఖర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని, ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. నగర మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ ప్రజలకు సంక్షే మాన్ని పరిచయం చేసిన వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవలసిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని ఆమె అన్నారు. రాజశేఖర్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలను జగన్మోహన్ రెడ్డి కొనసాగించారని, వైసీపీ ఎప్పుడు ప్రజల మేలుకోరే పనిచేస్తుందని ఆమె చెప్పారు. పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు మాట్లాడుతూ వైయస్సార్ మార్కు పాలనను జగన్మోహన్ రెడ్డి కొనసాగించారని చెప్పారు. పార్టీ శ్రేణులు మనో నిబ్బరంతో పనిచేస్తూ ప్రజలకు చేరువుగా ఉండాలని పిలుపునిచ్చారు.రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకుని నాయకులు ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.

ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు రవీంద్ర బాబు, వరుదు కళ్యాణి, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పసుపులేటి బాలరాజు, డిప్యూటీ కోఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డి, సమన్వయకర్త కేకే రాజు, వాసుపల్లి గణేష్ కుమార్, మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకట రామయ్య, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి జి.రవి రెడ్డి, రొంగలి జగన్నాథం , డిప్యూటీ మేయర్ కటమూరి సతీష్ కుమార్ , నియోజకవర్గ పరిశీలకులు ఐ .హెచ్ . ఫరూక్, ద్రోణంరాజు శ్రీ వత్సవ, మొల్లి అప్పారావు , తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి, పీల ఉమారాణి, పేడాడ రమణకుమారి, కార్పొరేటర్లు , అనుబంధ విభాగల జోనల్ ఇన్ చార్జులు అనుబంధ విభాగల జిల్లా అధ్యక్షులు , మండల, క్లస్టర్ పార్టీ అధ్యక్షులు, మండల క్లస్టర్ జే.సి.ఎస్ ఇన్ చార్జులు , కో ఆప్షన్ సభ్యులు , జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మాజీ చైర్మన్లు, రాష్ట్ర , జిల్లా వివిధ డైరెక్టర్లు, రాష్ట్ర పార్టీ అనుబంధ విభాగల సభ్యులు, అనుబంధ విభాగల జిల్లా కమిటీలు సభ్యులు , మండల, క్లస్టర్ పార్టీ కమిటీలు, అనుబంధ విభాగల కమిటీలు సభ్యులు , వార్డు పార్టీ అభ్యర్థులు, మాజీ పార్టీ వార్డు అధ్యక్షులు , ఎంపిటిసిలు, సర్పంచ్లు, సచివాలయ కన్వీనర్లు , గృహ సారథులకు , పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ మహిళా నాయకులు, వార్డు , మండలం వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు , కార్యవర్గం సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోదిలిలో పేద కుటుంబాలకు మానవతా సంస్థ ఆర్థిక సాయం





**పొదిలి, పెన్ పవర్ జులై 8**

పొదిలి పట్టణంలోని రెండు పేద కుటుంబాలకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సాయం అందించి ఆదుకుంది పట్టణంలోని చిన్న బస్టాండ్ సెంటర్లో గల ఎస్టీ కాలనీకి చెందిన కొమ్ముల షద్రక్, పేరం చిన్న సుబ్బయ్య అనారోగ్యంతో సోమవారం నాడు మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మృతుల ఇళ్లకు వెళ్లి, వారి పార్థిక దేహాలను సందర్శించి నివాళులు అర్పించారు అలాగే మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు అనంతరం ఆయా కుటుంబాలకు 5000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సంస్థ జిల్లా అధ్యక్షులు కే ఎల్లమందరెడ్డి, పొదిలి శాఖ అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు, డైరెక్టర్లు కాటూరి వెంకటనారాయణ బాబు, కార్యదర్శి బండి అశోక్, మీడియా ప్రతినిధి షేక్ బాజీ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## పొదిలిలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**పొదిలి, పెన్ పవర్ జులై 8**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం నాడు పొదిలి పట్టణంలో ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా పట్టణంలోని పలు సెంటర్లలో గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు పట్టణ శివారులోని మార్కాపురం అడ్డరోడ్డు వద్ద డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ కంబాలపాడు గ్రామ సర్పంచ్, వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు పులి గొర్ల శ్రీనివాసరావు యాదవ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఆయా కార్యక్రమాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డికి సైదా ఘన నివాళులు



**పొదిలి, పెన్ పవర్ జులై 8**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సైదా ఘనంగా నివాళులర్పించారు సోమవారం నాడు విజయవాడలోని కాంగ్రెస్ భవన్ లో ఏర్పాటు చేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి సైదా పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డిని అపర భగీరథుడుగా అభివర్ణించారు పేద బలహీన బడుగు వర్గాల కోసం అహర్నిశలు శ్రమించిన మహనీయుడు వైయస్సార్‌గా సైదా చెప్పారు.

## పిహెచ్సి వైద్యశాలలో సీఎం డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే కావ్య చిత్రపటాలు అమరిక

**కావలి పెన్ పవర్ జులై 8**

కావలి వైకుంఠపురం లో 31 వ వార్డులో నిర్మించి ఉన్న రూరల్ అర్బన్ హెల్త్ సెంటర్ కు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు వార్డు ఇంచార్జ్ మంచాల ప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చిత్రపటాలను అమర్చడం జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ఇన్చార్జి దామా మాల్యాద్రి సీనియర్ నాయకులు గంగి నాయుడు, మద్దసాని మల్లికార్జున, వర్ధిని భాస్కర్, చల్లా వెంకటేశ్వర్లు, దశరధిరామయ్య, కాండ్ర భాస్కర్, శోభన్, వర్ధిని మాల్యాద్రి, పులివర్తి రవీంద్ర, వెంగయ్య, గుర్రం సుధాకర్ నాయుడు, శ్రీనివాసులు, మరియు వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జనసేన విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖ సిటీ,పెన్ పవర్, జులై 08**

జీ.వీ.ఎం.సీ పరిధి 35 వార్డ్ జనసేన సీనియర్ నాయకులు బొగ్గు శ్యామ్ దంపతులు జనసేన అధినేత పవ న్ కళ్యాణ్ , దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఘన విజయం తో దుర్గాలమ్మ అమ్మవారికి, ఎర్నీమాంబ అమ్మవారికి మొక్కులు తీర్చుకు న్నారు. కార్యక్రమంలో వంశీ దుర్గాలమ్మవారిని దర్శించుకొని, అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించా రు. ఈ సందర్భంగా శ్యామ్ దంపతులు వంశీ గారికి గజమల తో సన్మానించారు. కార్యక్రమం లో టిడిపి , బి.జె.పి, జనసేన నాయకులు పాల్గొ న్నారు.దక్షిణ నియోజవర్గం లో ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ఘన విజయం సాధించిన సంద ర్భంగా 29 వార్డ్ లో శ్రీ కృష్ణ చైతన్య మఠం వద్ద జనసేన నాయకులు మాన్యాల శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో అంగ రంగ వైభవంగా విజయోత్సవ సభ నిర్వహించారు. వంశీ కి పూర్ణ కుంభం తో స్వాగతం పలికి , మేళతాళాలు వాయిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం కేక్ కట్ చేసి, భారీ గజమల వేసి సన్మానించారుకార్యక్రమంలో వంశీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ అందుబాటు లో ఉంటానని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమం ఏర్పాటు చేసిన శ్రీను గారిని అభినందించారు. చివరిగా ఎన్ని కల్లో కష్టపడి పనిచేసిన పలువురు కూటమి నేతలను సన్మానించారు కార్యక్రమంలో కూట మి పెద్దలు, నాయకులు పాల్గొన్నారు, ప్రముఖ హోటల్ రాక్డెల్ లో జరిగిన రోటరీ క్లబ్ విశాఖ స్మార్ట్ సిటీ నూతన కార్యవర్గ సమావేశంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అధ్యక్షులు గా ఎన్నికైన మోహన్ ని, కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపా రు. ఎన్నికల ముందు అనేక మంది తన విజ యం కోసం కృషి చేశారని , వారందరికీ ఈ సంద ర్భంగా ధన్యవాదాలు తెలిపారు ప్రతి ఒక్కరికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని సందర్భంగా హామీ ఇచ్చారు కార్యక్రమంలో కార్పొరేటర్ వసంత లక్ష్మి , కార్యవర్గ సభ్యులు, పాత కార్యవర్గం సభ్యులు నాయకులు పాల్గొ న్నారు.



## మండలంలో విద్యార్థులలో డ్రాప్‌ఔట్స్ లేకుండా చూడాలి

### ఎంపీడీవో ఉమామహేశ్వరరావు





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూలై 8**



అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఏటి డబ్ల్యూఓ జయలక్ష్మి,ఈపిఓపిఆర్డి పాపారావు,ఎంఈఓ రామన్న తో కలిసి పంచాయతీ కార్యదర్శులు సచివాలయం కార్యదర్శులు, హెల్పర్ అసిస్టెంట్లతో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండలంలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి చదివే విద్యార్థులు మధ్యలో బడి మానిస్తే వారి ని దగ్గరలో ఉన్న బడిలో చేర్పించాలని డ్రాప్ ఔట్స్ ను నిరోధించాలని సూచించారు. పాఠశాలలను పరిశీలించాలని, పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు నివేదిక సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అనంతరం కేజీబీవీ పాఠశాలను పరిశీలించారు.పాఠశాలలో భోజనంఇతర మౌలిక సదుపాయాలని పరిశీలించరు. అనారోగ్య సమస్యలు సంభవిస్తే మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.